


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

సంపుటి 18 | సంచిక 194

బుధవారం | 7 మే 2025 | విజయవాడ

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - వసంత ఋతువు, వైశాఖ శుద్ధ దశమి మ.12.38, పుబ్బ రా.8.21 వరకు, వర్జ్యం తె.4.06 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.30 నుంచి 12.21 వరకు



## ఉగ్రదాడి గురించి మోడీకి ముందే తెలుసు

● దాడి గురించి ఇంటెలిజెన్స్ నివేదికలు ఉన్నాయి ● కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు

జమ్మూ కాశ్మీర్ పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రధాని నరేంద్రమోడీకి ముందే సమాచారం ఉందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి మూడు రోజుల ముందే ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని, ఆ తర్వాత ఆయన జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి తన పర్యటనను రద్దు చేసుకున్నారని మంగళవారం ఆరోపించారు.

6 లో

## నేడు కేంద్ర కేబినెట్ భేటీ

● త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్‌తో ప్రధాని సమావేశాలు ● భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత నడుమ కీలక నిర్ణయాలకు చాన్స్ ● ఇప్పటికే దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్‌కి ఆదేశాలు జారీ



6 లో

# యుద్ధానికి సన్నద్ధత

● నేడు దేశవ్యాప్తంగా సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్ ● 3 కేటగిరీలుగా మాక్ డ్రిల్స్ ప్రాంతాలు విభజన ● పాకిస్థాన్‌తో సరిహద్దు రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్‌కు ప్రత్యేక సూచనలు జారీ ● (ఐఏఎఫ్)తో హాట్‌లైన్, రేడియో-కమ్యూనికేషన్ లింక్‌ల కార్యాచరణ ● కంట్రోల్ రూమ్‌లు, షాడో కంట్రోల్ రూమ్‌లు ● కేంద్రం హోమ్ శాఖ కార్యదర్శి సమీక్షా సమావేశం ● హాజరైన సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకునే నిర్ణయాలు పాక్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దౌత్యదాడికి దిగిన భారత్ మరో వైపు యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇస్తుండడంతో పాక్ కు వెన్నులో వణుకు పుడుతుంది.



6 లో

## దేవాదాయ శాఖలో ఉద్యోగాల భర్తీకి సీఎం ఆమోదం

● మరో 200 వైదిక సిబ్బంది కొలువుల నియామకాలకు అంగీకారం ● కొత్తగా 16 ఆలయాల్లో నిత్యాన్నదాన పథకం అమలు ● ఆగమశాస్త్రం ప్రకారమే ఆలయాల అభివృద్ధి పనులు ● దేవాలయ భూముల్లో శాఖాహార హెూటళ్లకు మాత్రమే అనుమతి ● దేవాదాయ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

దేవాదాయ శాఖలో ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న డిప్యూటీ కమిషనర్, గ్రేడ్ 1, 3 ఈవోతో సహా భారీగా పోస్టుల భర్తీకి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. మొత్తం 5 విభాగాల్లో 137 పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ విధానంలో భర్తీ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.



2 లో

## రాష్ట్రంలో 13 ఉమ్మడి జిల్లాల్లో అబ్దుల్ కలాం విగ్రహాలు

2 లో

## గాలికి ఏడేళ్లు జైలు

● మాజీ మంత్రికి క్లీన్ చిట్ ● ఓఎంసీ కేసులో సంచలన తీర్పు

2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## 100 డ్రోన్లతో మాస్కోపై దాడి



6 లో

● విరుచుకుపడ్డ ఉక్రెయిన్ ● మాస్కోలో విమానాశ్రయాల మూసివేసిన రష్యా

యుద్ధం ముగించేందుకు ఓవైపు అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రష్యా- ఉక్రెయిన్ పరస్పర దాడులు కొనసాగిస్తున్నాయి. ఉక్రెయిన్పై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడడంతో..కీవ్ పెద్ద ఎత్తున ప్రతీకార దాడులు చేస్తోంది.

## విశాఖ మెట్రోపై ప్రభుత్వం నిర్ణయం

● ప్రాజెక్టు ప్లానింగ్ నుంచి పూర్తి చేసే వరకు టెండర్లను ఆహ్వానించింది ● జూన్ 8న టెండర్లు ● మొత్తం 28 దేశీయ, విదేశీ సంస్థలు హాజరు ● మొదటి దశలో 46.23 కిలోమీటర్ల నిడివి



2 లో

ఏపీలో కీలక మైన విశాఖ మెట్రో రైల్ ప్రాజెక్టులో ఇవాళ మరో అడుగు పడింది. రాష్ట్రంలో ఆర్థిక రాజధానిగా ఎదుగుతున్న విశాఖలో ప్రజా రవాణా అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఇప్పటికే నగరంలో మూడు కారిడార్లుగా మెట్రో ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించింది. దీనికి కొనసాగింపుగా ఇవాళ మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టు ప్లానింగ్, టెండర్ల ప్రక్రియ, పనుల పర్యవేక్షణ, ప్రాజెక్ట్ పూర్తి కి కన్సల్టెన్సీ ల ఎంపిక కోసం ఏపీ మెట్రో రైల్ కార్పోరేషన్ టెండర్లు పిలిచింది.

## విజయవాడ-బెంగుళూరుల మధ్య విమాన సర్వీసులు

● జూన్ 2 నుంచి సర్వీసులు ● కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు వెల్లడి




2 లో

విజయవాడ విమానాశ్రయం నుంచి పలు కీలక నగరాలకు విమాన సేవలు తిరిగి అందుబాటులోకి రావడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విజయవాడ-బెంగళూరు మధ్య నేరుగా విమాన సర్వీసు మళ్లీ ప్రారంభం కానుందని కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఈ కొత్త షెడ్యూల్ ప్రకారం, జూన్ 2వ తేదీ నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఈ రూట్‌పై విమానాలను నడపనుంది.

## రాష్ట్ర పర్యాటక రంగంలో 20% వృద్ధే లక్ష్యం

● సీఎం దిశానిర్దేశం మేరకు వార్షిక, త్రైమాసిక కార్యాచరణ ప్రణాళికలు ● వ్యూహాత్మక ప్రణాళికతో ముందుకు వెళ్లి పర్యాటక ప్రగతి సాధిస్తాం ● రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం మేరకు రాష్ట్ర పర్యాటక రంగంలో 20% వృద్ధి సాధించేందుకు అహర్నిశలు శ్రమిస్తామని మంత్రి కందుల దుర్గేష్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.సీఎం అధ్యక్షతన సచివాలయంలో జరిగిన పర్యాటక రంగ సమీక్షా సమావేశంలో పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందేలా, అందరినీ ఆకర్షించేలా ఏడాది పొడవునా కార్యక్రమాలు నిర్వహించాలన్న సీఎం




## అంతా ఇంతే!




ఏ బోగిలో ఎక్కాల్సిన వాళ్లు ఆ బోగిలోనే ఎక్కాలేమో

## నష్టాల్లో స్టాక్ మార్కెట్‌లు



● 155 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ ● 81 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ ● 3 శాతానికిపైగా నష్టపోయిన టాటా మోటార్స్

వివరాలు-5లో

## నేటి నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ

● దగ్గర్లోని గ్రామ వార్డు సచివాలయాల్లో నమోదు చేసుకునేందుకు అవకాశం ● వారం రోజుల తదుపరి వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సేవలు అందుబాటులోకి ● జూన్ మాసంలో స్మార్టు కార్డుల రూపంలో రైస్ కార్డుల జారీకి సన్నాహాలు ● రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

నూతన రైస్ కార్డుల జారీతో పాటు మార్పులు చేర్పులకు సంబందించి మొత్తం ఆరు రకాల సేవల నమోదుకు నేటి (బుధవారం )నుండి అవకాశం కల్పిస్తున్నట్లు రాష్ట ఆహార పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. నూతన రైస్ కార్డుల జారీ, కార్డుల విభజన, చిరునామా మార్పు, సభ్యులను చేర్చడం, ఉన్న వారిని తొలగించండం మరియు కార్డులను సరెండర్ చేయడం తదితర ఆరు రకాల సేవలు అందుబాటులోకి తేవడం జరుగుచున్నదన్నారు.



2 లో

## మ్యాన్ పవర్ ఏజెన్సీల తీరు మారాలి

● అవకతవకలకు పాల్పడిన కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటాం ● ఇప్పటికే అనేక కంప్లైంట్‌లు నా దృష్టికి వచ్చాయ్ ● ఏజెన్సీల తప్పులను ఏమాత్రం సహించను ● అమరావతిలో ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్, లేబర్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్‌ను ప్రారంభించిన మంత్రి సుభాష్

మ్యాన్ పవర్ ఏజెన్సీలు అవకతవకలను ఇక ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించేది లేదని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. అమరావతిలో కార్మిక అండ్ ఫ్యాక్టరీల శాఖల అధికారులతో సమావేశమైన మంత్రి మ్యాన్ పవర్ ఏజెన్సీల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీల కింద పనిచేస్తున్న సిబ్బందికి కనీసం వేతనాలు కూడా చెల్లించకుండా ఇబ్బందులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు.



2 లో

## అందాల పోటీతో తెలంగాణా చిత్రం మారేనా ?

మిస్ వరల్డ్ పోటీ ప్రపంచంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాల్లో ఒక టి. తెలంగాణ రాష్ట్రం 2025లో మిస్ వరల్డ్ పోటీకి ఆతిథ్యం ఇవ్వడం గర్వకారణం మాత్రమే కాదు, ఒక చారిత్రక ఘట్టం కూడా. ఇప్పటివరకు భారతదేశంలో ముంబయి, ఢిల్లీ లాంటి నగరాలకే ఇలాంటి అంతర్జాతీయ వేడుకలు పరిమితమయ్యాయి. కానీ ఇప్పుడు హైదరాబాద్ వంటి అభివృద్ధి చెందుతున్న మెట్రో సిటీకి ఇలాంటి ప్రపంచ స్థాయి ఈవెంట్ రావడం అంటే అది ఆర్థికాభివృద్ధికి, అంతర్జాతీయ గుర్తింపుకు బలమైన సూచన. ఇది కేవలం ఒక అందాల పోటీ మాత్రమే కాదు – తెలంగాణ రాష్ట్రానికి ఇది ఆర్థిక, సామా జిక, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడే శక్తివంతమైన వేదికగా మారనుంది. ఈ కార్యక్రమం వల్ల వివిధ దేశాల నుండి వచ్చే దేశదౌత్య ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, పోటీదారులు మరియు ఇతర ప్రముఖులతో తెలంగాణ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తుంది. ఇది మౌలిక వసతుల అభివృద్ధికి కూడా దోహదపడుతుంది.

ప్రపంచంలోని 140కిపైగా దేశాల నుంచి వచ్చిన ప్రాతినిధ్యం ద్వారా తెలంగాణ పేరు అంతర్జాతీయ స్థాయిలో వినిపిస్తుంది. టూరిజం ప్రచారంలో “విజిట్ తెలంగాణ” అనే క్యాంపెయిన్‌కు ఇది బలాన్ని ఇస్తుంది. గూగుల్, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లలో కోట్లాదిమంది ఈ కార్యక్రమాన్ని చూసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా వందల కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాట్లు జరుగుతాయి. ఇది కాంట్రాక్టర్లకు, కార్మికులకు, హోటల్ రంగానికి ప్రత్యక్ష లాభం. ఇది స్థానిక ప్రజలకు ఉద్యోగ అవకాశాలను కలిగిస్తుంది.

మిస్ వరల్డ్ పోటీ సందర్భంగా రాష్ట్రాన్ని సందర్శించేందుకు వివిధ దేశాల నుండి పర్యాటకులు వస్తారు. హైదరాబాదు నగరంలోని చార్మినార్, గోల్కొండ కోట, హుస్సేన్ సాగర్, రామోజీ ఫిల్మ్ సిటీ వంటి ప్రముఖ ప్రదేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. టూరిజం రంగంలో హోటల్స్, రిసార్ట్స్, గైడ్‌లు, ట్రావెల్ ఏజెన్సీలు భారీ ఆదాయం పొందుతాయి. హోటల్ మరియు హాస్పిటాలిటీ, స్టేజ్ డెకరేషన్ , సౌండ్ లైటింగ్, ఈవెంట్ మేనేజ్‌మెంట్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి రంగాల్లో ఉపాధి ఏర్పడుతుంది ఈ పోటీలు జరిగే సమయంలో. స్థానిక హస్తకళా ఉత్పత్తులు, టెక్స్టైల్, జ్యువెలరీ, హ్యాండ్‌లూమ్, పర్ల్ వర్క్ వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఎస్‌ఎంఈలు తమ సేవలు ప్రదర్శించేందుకు కార్యక్రమాన్ని వేదికగా మలుచుకుంటాయి. గతంలో జీ 20, ఫార్మాసిటీ, టెక్ హబ్ బ్రాండ్‌గా ఎదిగిన తెలంగాణకు ఇది మరో మైలురాయి.

ఈ అందాల పోటీ ద్వారా ప్రభుత్వం పన్నులు, లైసెన్సులు, వేదిక అద్దె, టికెట్ అమ్మకాలు, ప్రైవేట్ స్పాన్సర్‌షిప్‌లు వంటి మార్గాల్లో భారీ ఆదాయం పొందగలదు. మిస్ వరల్డ్ పోటీ ద్వారా రాష్ట్రం అంతర్జాతీయంగా ఒక బ్రాండ్‌గా ఎదుగుతుంది. దీనివల్లవిదేశీ పెట్టుబడిదారుల దృష్టి తెలంగాణపై పడుతుంది. స్టార్టప్స్, టెక్ కంపెనీలు, ఫిల్మ్ ఇండస్ట్రీలు తెలంగాణలో స్థిరపడాలనే ఆలోచన చేస్తాయి. ఈ పోటీ మహిళల వ్యక్తిత్వాన్ని, సామాజిక బాధ్యతను, సామర్థ్యాన్ని ప్రదర్శించే వేదిక. ఇది యువతలో మహిళల సాధికారతపై అవగాహన పెంచుతుంది. మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా దీని ద్వారా ప్రోత్సాహాన్ని పొందుతాయి. మిస్ వరల్డ్ వేదికపై తెలంగాణ సాంప్రదాయ నృత్యాలు, సంగీతం , హస్తకళలు ప్రదర్శించబడతాయి.

మిస్ వరల్డ్ పోటీ సోషల్ మీడియా, లైవ్ స్ట్రీమింగ్, ఏ ఆర్ లేదా వి ఆర్ ప్లాట్‌ఫాంలపై ప్రసారం చేయడం వలన రాష్ట్రానికి డిజిటల్ గుర్తింపు కలుగుతుంది. యువతలో డిజిటల్ పరిశ్రమపై ఆసక్తి పెరుగుతుంది. డిజిటల్ స్టార్టప్స్‌కు అవకాశాలు ఏర్పడతాయి. మిస్ వరల్డ్ పోటీ వేడుకలో పాల్గొన్న యువత, సోషల్ మీడియాలో షేర్ చేసే సందర్భాలు కూడా భవిష్యత్తులో తెలం గాణ ఖ్యాతిని విస్తరిస్తాయి. ఇతర రాష్ట్రాల యువత ఈ కార్యక్రమం కారణంగా హైదరాబాద్‌ను గొప్ప నగరంగా చూస్తారు. ఈ పోటి ద్వారా విదేశీ మీడియా సంస్థలు రాష్ట్రంపై కథనాలు ప్రసారం చేస్తాయి. పెట్టుబడిదారులు రాష్ట్రాన్ని పరిశీలిస్తారు గ్లోబల్ కొలాబొరేషన్‌కు మార్గం సిద్ధమవుతుంది. తెలంగాణ యొక్క చరిత్ర, సంప్రదాయాలు ప్రపంచ ముఖంపై కనిపించడంతో రాష్ట్రానికి ఇది గొప్ప గౌరవంగా నిలుస్తుంది. ఇది జాతి ఐక్యతను, సాంస్కృతిక ఐక్యతను పెంచుతుంది.

ఈ అంతర్జాతీయ పోటీ వల్ల ఇక నుండి తెలంగాణ అంతర్జాతీయ ఈవెంట్లకు వేదికగా మారుతుంది. సినిమా షూటింగ్‌లు, ఆర్ట్ ఫెస్టివల్స్ హైదరాబాదును ఎంచుకుంటాయి. విద్యా, ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెరుగుతాయి. దీని తర్వాత విదేశీయులు కూడా హైదరాబాద్‌ను విద్య, సినీ, ఫ్యాషన్ రంగాల్లో అవకాశాల నగరంగా పరిగణిస్తారు. తెలంగాణ విద్యా రంగానికి విదేశీయుల ఆదరణ పెరుగుతుంది. దీనివల్ల విదేశీ విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం.

మిస్ వరల్డ్ పోటీ అంటే కేవలం అందాల ప్రదర్శన మాత్రమే కాదు – ఇది మహిళలలో దాగి ఉన్న ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే గొప్ప వేదిక. తెలంగాణలో ఈ పోటీ జరగడం ద్వారా మహిళలకు ఎన్నో అవ కాశాలు అందుబాటులోకి వస్తాయి. మిస్ వరల్డ్ పోటీ వేదికపై పాల్గొనేవారు కేవలం వారి అందాన్ని కాకుండా, ఆత్మవిశ్వాసం, ప్రజలు, సమస్యలపై అవగాహన, కమ్యూనికేషన్ స్కిల్స్, సోషల్ సర్వీస్ వంటి అంశాలలో కూడా మెరుగ్గా ఉండాలి. ఇది మహిళల్లో లీడర్‌షిప్ లక్షణాలను పెంపొందించడానికి దోహదం చేస్తుంది. తెలంగాణలో ఈ పోటీ జరగడం వల్ల స్థానిక యువతులకు స్ఫూర్తిగా మారుతుంది.

మిస్ వరల్డ్ పోటీ జరిగిన రాష్ట్రాల్లో ఫ్యాషన్, మోడలింగ్, సినిమా, మీడియా రంగాల్లో మహిళలకు అవకాశాలు పెరుగుతాయి. తెలంగాణలో కూడా ఇలాంటి అవకాశాలు పెద్ద సంఖ్యలో ఏర్పడతాయి. ఇది యువతులకి తమ కెరీర్‌ను కొత్త కోణంలో అన్వేషించేందుకు వీలు కల్పిస్తుంది. దీని కోసం హస్తకళలు, డిజైనింగ్, బ్యూటీ ప్రొడక్ట్స్, హ్యాండ్‌లూమ్ వస్తువులు వంటి రంగాల్లో మహిళలు నడిపే చిన్న పరిశ్రమలకు మార్కెట్ లభిస్తుంది. ఈవెంట్‌ను కేంద్రంగా చేసుకొని మహిళా పారిశ్రామికవాదులు తమ వ్యాపారాన్ని దేశవాప్తంగా విస్తరించవచ్చు.

మిస్ వరల్డ్ పోటీ తెలంగాణ రాష్ట్రానికి ఒక అపూర్వ అవకాశం. ఇది కేవలం ఒక అందాల పోటీ కాదు. ఇది ఆర్థికాభివృద్ధికి, సామాజిక పురోగతికి, సాంస్కృతిక పరిరక్షణకు, మరియు అంతర్జాతీయ గుర్తింపుకు పునాది. ఈ పోటీ రాష్ట్ర చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. తెలంగాణను ప్రపంచంలో ఒక ప్రత్యేక స్థాయికి తీసుకెళ్లే వేదికగా మిస్ వరల్డ్ పోటీ నిలవబోతోంది.

# రాజకీయ అవినీతిపై ధ్వజమెత్తుతున్న న్యాయవ్యవస్థ

తేజస్వి
హైదరాబాద్

■ రాజ్యాంగంలో న్యాయాన్ని సమర్థవంతంగా అమలుచేస్తోంది ■ అవినీతితో సంబంధం ఉన్న ప్రముఖులు వత్తిడి పెరుగుతోంది ■ అయినా తలొగ్గని అత్యంత కఠినమైన సమర్థత ■ ప్రపంచంలో అద్భుత శక్తివంతమైన వ్యవస్థ మనదే ■ అనేక మంది రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంగా మార్చిన వ్యవస్థ అది

భారతదేశంలో న్యాయవ్యవస్థ ప్రపంచంలో అత్యంత శక్తివంతమైనదిగా పరిగణించబడుతుంది. భారత రాజ్యాంగంలో న్యాయాన్ని సమర్థవంతంగా అమలు చేయడం, ముఖ్యంగా రాజకీయ నాయకులు మరియు ప్రముఖ వ్యక్తుల కేసులలో, ఒక పెద్ద సవాలుగా మారింది. రాజకీయ నేతలు, ముఖ్యంగా అవినీతితో సంబంధం ఉన్న ప్రముఖులు, తరచుగా వారి హోదా, ప్రభావం మరియు అధికారంతో న్యాయ వ్యవస్థపై ఒత్తిడి తెచ్చేలా చేస్తారు. కానీ, భారతదేశంలోని న్యాయవ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లను నిర్లక్ష్యం చేసి, సాధారణ ప్రజల విధులను సమర్థంగా, న్యాయసహితంగా అమలు చేస్తూ, అత్యంత కఠినమైన మరియు సమర్థతతో తీర్పులు ఇస్తుంది. దీనికి తాజా ఉదాహరణే సెంథిల్ బాలాజీ ఉదంతం. సెంథిల్ బాలాజీ, తమిళనాడు రాష్ట్రంలో ప్రముఖ రాజకీయ నాయకుడిగా, 2011 నుండి 2016 వరకు రవాణా మంత్రిగా పనిచేసాడు. ఆయన రాజకీయ ప్రస్థానం తమిళనాడులో అనేక దశల్లో అభివృద్ధి చెందింది. ఆయన తమిళనాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక ప్రముఖ నేతగా రాజకీయ రంగంలో అడుగుపెట్టాడు, కానీ బహుళవిధాలుగా మరింత ప్రభావవంతమైన నాయకుడిగా ఎదిగాడు. తమిళనాడులోని ప్రజలతో బలమైన సంబంధం ఉన్న బాలాజీ, ప్రజా సంక్షేమ కార్యక్రమాల్లో కూడా చాలా చురుకుగా పాల్గొన్నాడు.

రాజకీయ వ్యూహాలతోపాటు, ఆయనకు సమర్థమైన నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం కూడా ఉంది. పలు దశలలో, ఆయన తన రాజకీయ ప్రస్థానంలో ముఖ్యమైన అధికారిక భూమికలు పోషించాడు, కానీ 2016లో రవాణా శాఖ మంత్రిగా బోధించిన కాలంలో అవినీతి ఆరోపణలు తెచ్చుకోవడంతో ఆయన రాజకీయ భవిష్యత్తు సందిగ్ధంగా మారింది. ఆయన మీద వచ్చిన అవినీతి ఆరోపణలు, ముఖ్యంగా రవాణా శాఖ మంత్రిగా ఉండగా, ప్రభుత్వ ఉద్యోగాల కోసం బరుసుగా భారీగా లంచాలు తీసుకోవడం మరియు అవినీతిని నిర్వహించడం. ఈ ఆరోపణలు ఒక్కటే కాకుండా, అనేక ప్రజా సంస్థలు, అధికారులు, మరియు పలు వ్యక్తుల సహకారంతో ఒక పెద్ద స్కామ్ ఏర్పడినట్లు ప్రకటించారు. మాజీ మంత్రిగారు మరియు ఆయన సోదరుడు ఉద్యోగాల కోసం డబ్బులు వసూలు చేసినట్లు వార్తలు వచ్చాయి. ఈ వివాదం ఒక్కో దశలో మరింత తీవ్రమైనది, దీంతో ఆయన మీద ఎఫ్ ఐ ఆర్ లు నమోదయ్యాయి, తద్వారా 2000 కి పైగా వ్యక్తులు మరియు 550 పైగా సాక్షులు ఆ కేసులో ప్రస్తావించబడ్డారు.

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడి) ఆధ్వర్యంలో ఈ కేసును విచారించటం ప్రారంభమైంది. ఆయనపై భారీగా మనీ లాండరింగ్ ఆరోపణలు ఉంచబడ్డాయి. అంతకుముందు, ఈ కేసులో గణనీయమైన డబ్బు వ్యవహారాల గురించి దర్యాప్తు ప్రారంభమైంది. ఈ దర్యాప్తు కారణంగా, సెంథిల్ బాలాజీ జూన్ 14, 2023 న అరెస్టయ్యాడు, మరియు అతనికి బెయిల్ ఇవ్వడం కూడా తమిళనాడు హై కోర్టు నిరాకరించింది.



తమిళనాడు హై కోర్టు బాలాజీపై ఉన్న అత్యంత తీవ్రమైన ఆరోపణలను దృష్టిలో ఉంచుకుని బెయిల్ దరఖాస్తును నిరాకరించింది. కోర్టు, ఈ ఆరోపణలు తీవ్రమైనవి కావడంతో, విచారణలో సాక్ష్యులను కూడా ఆటను ప్రభావితం చేయవచ్చని సూచించింది. ఆ సమయంలో అసెంబ్లీ సభ్యుడిగా ఉన్న బాలాజీ తన రాజకీయ ప్రమాణాలను ఉపయోగించి విచారణను అవమానపరచవచ్చని కోర్టు భావించింది. ఇది ప్రత్యేకంగా అత్యంత సమర్థవంతమైన రాజకీయ నాయకుడిగా సెంథిల్ ఉన్నప్పటికీ, న్యాయవ్యవస్థ నేరస్థుడి పట్ల వ్యవహరించినట్లే వ్యవహరించింది.

బాలాజీ కోర్టు నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీం కోర్టుకు అపీల్ దాఖలు చేశాడు. సుప్రీం కోర్టు ఈ కేసులో రెండు పక్షాల అభిప్రాయాలను చక్కగా పరిశీలించి, కేసు వివరణకు ప్రాముఖ్యత ఇచ్చింది. సుప్రీం కోర్టు, పీఎంఎల్‌ఏ కింద ఉన్న అత్యంత తీవ్రమైన ఆరోపణలు మరియు అవినీతి కేసులలో మౌలిక హక్కులు సమర్థంగా రక్షించడానికి హక్కును సమతుల్యం చేయాలని నిర్ణయించుకుంది. అందువల్ల, కోర్టు బైల్ నిరాకరించింది.

ఇక తప్పనిసరి పరిస్థితుల్లో బాలాజీ ఈ మధ్యే మంత్రి పదవికి రాజీనామా చేసాడు. ఈ ఘటన రాజకీయ వ్యవస్థలో ఉండే అవినీతికి న్యాయ వ్యవస్థ ఎలా బదులు చెప్పగలదో నిరూపించే విషయం. ఈ మొత్తం కేసు రాజకీయ నాయకులపై జరిగిన అవినీతి ఆరోపణలతో, న్యాయ వ్యవస్థ పై ఉన్న విశ్వసనీయతను ప్రతిబింబిస్తుంది.

ఈ ఒక్క కేసు విషయంలోనే కాదు గతంలో కూడా వివుధ రాజకీయ అవి నీతి పరులను కోర్ట్ లు కఠినంగానే శిక్షించాయి. లాలూ ప్రసాద్ యాదవ్, బీహార్ మాజీ ముఖ్యమంత్రి, తన అవినీతికి సంబంధించిన కేసుల్లో దోషిగా తీర్పు పొందాడు. ఒక అవినీతి కేసు విషయంలో లాలూ ప్రసాద్ యాదవ్ కు 2013లో శిక్ష విధించబడింది. దీనిలో ప్రభుత్వ నిధుల దుర్వినియోగం, అక్రమ రవాణా, మరియు కొరప్షన్ ఆరోపణలు ఉన్నాయ. ఈ కేసులో లాలూ ప్రసాద్ తో పాటు అనేక ఇతర ప్రభుత్వ అధి కారులు కూడా ఇబ్బందులకు గురయ్యారు. 2000 కోట్ల రూపాయిల కేటాయింపులు అవినీతికి గురైనట్లు వెలుగులోకి వచ్చాయి. ఇది ఆయన రాజకీయ జీవితం పై తీవ్ర ప్రభావం చూపింది, అంగీకారాన్ని, ప్రజల విశ్వా సాన్ని కోల్పోయాడు. 2017లో, ఆయనపై మరో అవినీతి కేసు రికార్డు చేయబడింది, దీని కారణంగా అతడికి జైలు శిక్షలు ఎదురయ్యాయి.

జయలలిత, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అవినీతి కేసు కేసులో కూడా దోషిగా నిరూపితమయ్యారు. ఆమెపై నిర్వహణలో కట్టుబడి ఉన్న భవనాల సేకరణ, అక్రమ ఆర్థిక లావాదేవీలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం వంటి ఆరోపణలు ఉన్నాయ.

ఈ కేసులో జయలలితకి 4 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది. తర్వాత బయటికి వచ్చినా ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికీ కూడా ఎటువంటి సడలింపులు ప్రకటించలేదు న్యాయస్థానం. కరీమ్ లాల్, మణిపూర్ రాజకీయ నాయకుడు, తనను అనుచరులతో కలిసి ప్రభుత్వ నిధులను దోచుకున్నట్లు, అవినీతి మరియు అక్రమ రవాణా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆయనకు కూడా జైలు శిక్ష పడింది.

ఈ ఉదాహరణలు భారతదేశంలో అవినీతికి, రాజకీయ నేరాలకు సంబంధించిన వివిధ కేసుల్ని దృష్టిలో ఉంచుకుని న్యాయవ్యవస్థ ఎలా పనిచేస్తున్నదో స్పష్టం చేస్తాయి. రాజకీయ నాయకులపై అవినీతి ఆరోపణలపై న్యాయవ్యవస్థ కఠినంగా వ్యవహరిస్తూ, తమ అధికారాన్ని పరింక్షిం చడం చాలా ముఖ్యం.

ఈ తీర్పులను అనేక కోణాల్లో చూడవచ్చు. మొదటగా, భారతీయ న్యాయవ్యవస్థ తన గౌరవాన్ని, విశ్వసనీయతను, సమానతను అనుసరిస్తూ, రాజకీయ ప్రభావాలన్నింటిని పట్టించుకోకుండా తన పని తాను చేసుకుంటూ పోగలదు. రెండవ దశలో, రాజకీయ నాయకుల కేసులన్నింటిలోనూ, తుది అధికారం న్యాయ వ్యవస్థదే. న్యాయ వ్యవస్థల నిష్పక్షపాత ధోరణే భారత దేశ ప్రజాస్వామ్యానికి శ్రీరామరక్ష.

# వీడీసీల ఆగడాలపై ప్రభుత్వం అడ్డుకట్టు వేయాలి



మన్నారం నాగరాజు
95508 44433

■ పల్లెల అభివృద్ధి లో పంచాయితీ రాజ్ వ్యవస్థ కీలకం ■ అధికార వికేంద్రీకరణ ఆవశ్యకతను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ■ పంచాయతీలకు ప్రత్యేక విధులు, నిధులుకేటాయింపులు ■ అంబేడ్కర్ అడుగులలో నడుస్తున్న తెలంగాణ సర్కారు ■ అయితే నేటికీ ఆధిపత్యం కొనసాగిస్తున్న విల్లేజ్ డెవలప్మెంట్ కమిటీలు

గ్రామ స్వరాజ్యం అభివృద్ధి చెందాలంటే దేశం పురోగతిసాధించిన ట్టని జాతిపిత మహాత్మా గాంధీతో పాటు భారత రత్న డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విశ్వసించేవారు. ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకున్న కాంగ్రెస్ పార్టీ గ్రామాలు, పంచాయతీల అభివృద్ధికోసం కృషి చేస్తుంది. గ్రామ వ్యవస్థకు పెట్టిందిపేరైన మన దేశంలో గ్రామాల అభివృద్ధికి పంచాయతీ రాజ్ వ్యవస్థయేసరైనమార్గమనితలచినకాంగ్రెస్ తెలంగాణలో కూడా అదే పంథాను కొనసాగిస్తుంది. గ్రామాలు, పల్లెల అభివృద్ధితో పాటుప్రజలకు సకలసౌకర్యాలు కల్పించేందుకు పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టతకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది. గ్రామాల అభివృద్ధికి స్థానికస్వపరిపాలనఅవసరం. దీని కోసం అధికార వికేంద్రీకరణ ఆవశ్యకతను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు ఆ దశలోచర్యలు తీసుకోవడంతో దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థ పటిష్ట స్థితికి చేరుకుంది. భారత దేశంలో దాదాపు 30 లక్షల మంది ప్రజా ప్రతినిధు లతో నడుస్తున్న పంచాయతీ రాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ. దేశానికి వెన్నెముకగా పనిచే స్తున్న పంచాయతీ రాజ్ వ్యవస్థలో భాగంగా దేశ వ్యాప్తంగా సుమారు 797, (నవంబర్ 2023) వరకు జిల్లాలు, దాదాపు 6097 మండలాలు , 2,3805,గ్రామపంచాయతీలు పనిచేస్తున్నాయి. స్వపరిపా లన కోసం గ్రామ పంచాయతీలకు ప్రత్యేక విధులు, నిధులుకేటాయించారు. వీడీసీల ఆగడాలు ఆధిపత్యపు వ్యవస్థ, ఊరి బహిష్కరణలపై సామాజిక బహిష్కరణ వీడీసీలు (విల్లేజ్ డెవలప్మెంట్ కమిటీలు)గ్రామీణాభివృద్ధికి పనిచేయాల్సిన సంస్థలు. కానీ కొన్ని ప్రాంతాల్లో వీటివల్ల ఆధిపత్యపు వ్యవస్థ ప్రబలుతోంది. ముఖ్యంగా సామాజికంగా బలహీన వర్గాలపై దాడులు, భీషణలు, బహిష్కరణలు పెరుగుతున్నాయి. వీడీసీలు ప్రజాస్వామ్య బద్ధంగా కాకుండా, కొన్ని కులాధిపత్య గుంపుల ఆధీనంలో పనిచేస్తున్నాయి. ఇది గ్రామీణ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసే ప్రవర్తన.

ఊరి బహిష్కరణలు గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా కొనసాగుతున్న దారుణాలుగా నిలుస్తున్నాయి. వేరే కులానికి చెందిన వారితో సం భాషించినందికో, వివాహం చేసుకున్నందికో, గ్రామపు “అభిప్రా యానికి” వ్యతిరేకంగా మాట్లాడినందికో సామాన్యులను గ్రామం నుండి బహిష్కరిస్తున్నారు. ఇలాంటివి మన రాజ్యాంగ హక్కులకు విరుద్ధం. అయితే వీడీసీలు లేదా గ్రామ పెద్దలు దీనిని “సామాజిక నియమం” పేరుతో అన్యాయంపరుస్తున్నారు. సామాజిక బహిష్కరణ అనేది ఒక్క వ్యక్తిని కాదు, కుటుంబాన్ని, వారి జీవనోపాధిని, బంధాలను మొత్తం నాశనం చేసే చర్య. ఇంట్లో నీరు ఇవ్వకపోవడం, షాపులో సరుకులు అమ్మకపోవడం, పనులు ఇవ్వకపోవడం లాంటి అనేక రూపాల్లో ఇది జరుగుతుంది. దీని వల్ల ఆ వ్యక్తి వలస వెళ్ళాల్సి రావడం, పిల్లల చదువు మధ్యలో ఆగిపోవడం, కుటుంబం మానసిక క్షోభకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఇలాంటి చర్యలపై ప్రభుత్వం, న్యాయవ్యవస్థ కఠినంగా స్పందించాల్సిన అవసరం ఉంది. 1955 లో వచ్చిన “ప్రివెన్షన్ ఆఫ్ అట్రా సి టీస్ యాక్ట్”, 2015 సవరణలు వంటి చట్టాలు ఉన్నప్పటికీ, వాటి అమలు గ్రామాల్లో చాలా తక్కువగా ఉంది. పోలీసు యంత్రాంగం కూడా ఆధిపత్య వర్గాల ఒత్తిడికి లోనవుతున్న సందర్భాలు ఉన్నాయి. వీడీసీల ఆధిపత్యాన్ని కట్టడి చేయాలి. ప్రతిగ్రామంలోప్రజాస్వామ్య బద్ధం గా ఏర్పడిన కమిటీలు, వారి నిర్ణయాలు రాజ్యాంగ పరిమితులలో ఉండాలి. కుల, మత, లింగ భేదాల ఆధారంగా తీసుకునే ఏ నిర్ణయాన్నైనా తప్పుబట్టే చైతన్యం గ్రామస్తుల్లో పెరగాలి. ఈ సమస్య సామాజికంగా కూడా ఎదుర్కోవాల్సినది. విద్య, చట్ట అవగాహన, ఎస్సీ/బీసీ/మైనారిటీ సంఘాల చైతన్యం ద్వారా ఊరి బహిష్కరణలపై పోరాటం సాగించాలి. గ్రామీణ భారతాన్నిసమానత్వపూరితంగా తీర్చిదిద్దాలంటే వీడీసీల ఆధిపత్యాన్ని అంతం చేయాలి. గ్రామాల్లో చట్టం రాజ్యం కొనసాగాలి, ఆధిపత్యం కాదు. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం జరగగలదు.

**ఇక అసలు విషయానికి వద్దాం.** తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి దశాబ్దం దాటినా, గ్రామీణ పాలనలో శాసించే విధానాలు మారలేదు. గ్రామీణ సమాజాల్లో ప్రధానంగా వీడీసీల (విలేజ్ డెవలప్మెంట్ కమిటీలు) ఆధిపత్యం పెరిగిపోయింది. ఇవి అసలుగాంద్రంగాఉండాల్సినగ్రామసభను,ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తున్నాయి. వీడి సభ్యులుస్థానిక రాజకీయనాయకుల ఒత్తిడితోనియమితులవుతూ ,గ్రామాల భవితవ్యాన్ని తాము నిర్ణయించుకోవచ్చన్నఉద్దేశంతో అరాచకాలకు పాల్పడుతున్నారు. కుల ఆధిపత్య వ్యవస్థకి చట్టబద్ధముద్రవిడిసీలు అధికారికంగాగ్రామ అభివృద్ధి కోసంఏర్పాటు అయినా, వాస్తవంలో ఇవి కొన్ని కులాల ఆధిపత్యాన్ని స్థిరపరిచే మునుసుబు అవుతున్నాయి. ప్రధానంగా ఒకే కులం లేదా మతానికి చెందిన వారు వీడీసీల్లో ఆధిపత్యం సాధించడంతో ఇతర వర్గాలపై వివక్ష, దమన విధానాలు చెలామణి అవుతున్నాయి. దళితుల భూముల ఆక్రమణఅధికారాన్ని అడ్డుపెట్టుకుని వీడీసీ సభ్యులు దళితులకు చెందిన పట్టా భూములను బెదిరిం పులు, అతి తక్కువ ధరలతోకొనుగోలుచేయడం జరుగుతోంది. గ్రామాల్లోని కిరాణా దుకాణాలు,బేకరీలు, వైన్స్, మార్కెట్లు, వడ్డీ వ్యాపారాలు అన్నీ వీడీసీకి చెందిన వ్యక్తులదే కావడం వల్ల ఇతరులుపోటీకిరాలేనిపరిస్థితి ఏర్పడు తోంది. వీడీసీలకు వ్యతిరేకంగా మాట్లాడిన వారిపై ఊరి బహిష్కరణ విధించడం, బహిరంగంగా అవమానించడం వంటి తీరుతో ప్రజాస్వామ్య స్వరాన్ని అణచివేస్తున్నారు. చట్టపరంగావీడీసీలకు పరిమితి ఉన్నా, గ్రామ పంచాయతీలపై వీరి ప్రభావం అధికంగా ఉంది. అధికార యంత్రాంగం ఈ వ్యవస్థపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. అధికారులు వీడీసీల ఆధీనంగా పనిచేస్తుండటమే దీనికి నిదర్శనం. తహసీల్దార్, ఎంఇఓ, ఎంపీడీవోలు. స్థానికఅధికారులు వీడీసీలవద్దఒత్తిడి కారణంగాని ష్క్రియ లు అయ్యారు. అసలు గ్రామంలో ఎవరి పక్షంలో ఉన్నారన్న దానిపైనే వారితో వ్యవహార రీతులు మారుతున్నాయి. బెదిరింపులు, భూమి ఆక్రమణ వంటి ఫిర్యాదులు ఉన్నా, పోలీసులు కేసులు నమోదు చేయకుండా పాక్షిక వైఖరి కనబరిచే ఘటనలు విస్తృతంగా ఉన్నాయి. చట్టాల్ని తాము తయారు చేసుకున్నట్టు వ్యవహరిస్తూ, గ్రామంలో న్యాయాన్ని తమ చేతుల కింద పెట్టుకున్నట్లు నడుచుకుంటున్నారు. మేము చెప్పిందే వేదం అంటూ శాసనాలు చేస్తున్నారు. వీడీసీల పై కొన్ని కేసులు వివరాలు. సంఖ్యా గణాంకాలు (2022–2024 మధ్యకాలం): సుమారు రాష్ట్రవ్యాప్తంగా వీడీసీల ఆధిపత్య దుర్వినియోగానికి సంబంధించి 130కి పైగా కేసులు నమోదయ్యాయి

వీటిలో 35% కేసులు ఎస్సీ, ఎస్టీ (అట్రాసిటీస్) చట్టం కింద నమోదు అయ్యాయి. 25% కేసులు పోలీసు దర్యాప్తు తర్వాత విచారణ దశలో ఉన్నాయి. మిగిలిన కేసుల్లో బాధితులపై సామాజిక ఒత్తిడి కారణంగా ఫిర్యాదులు వెనక్కి తీసుకోవడం గమనార్హం. ఇక సమాజ విభజనకు అవకాశం,ఎలాంటి సమస్య వచ్చినా దానిని కుల, మతరూపంలో విభజించి, కొందరికి తలపట్టించి, మిగిలినవారిని అవమానించే స్థితి. తక్కువ ధరకే భూములు కొట్టేయడం. లక్షల విలువ చేసే భూములను దళితులు, వెనుకబడిన తరగతుల వారి నుంచి బెదిరింపుల ద్వారా తక్కువ ధరకే తీసుకోవడం . ఇక కొంతమంది అధిక వడ్డీ రేట్లతో గ్రామస్తులకు అప్పులు ఇచ్చి అప్పుల ఊబిలోకి నెట్టుతున్నారు. ఇలాంటి వ్యవస్థను ఎదిరిస్తూ కొన్ని దళిత సంఘాలు, బీసీ. ఎంబీసీ. మైనారిటీల సంఘాలు పోరాటానికి దిగుతున్నా, రాజకీయంగా వీరికి పెద్దగా మద్దతు లభించడం లేదు. వాస్తవంగా ఇదే ప్రజాస్వామ్య వ్యవస్థకు శాపంగా మారుతోంది. కొన్ని గ్రామాల్లో దళితులు వీడీసీలకు వ్యతిరేకంగా గ్రామ సభలో ఎదిరిస్తూ, తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు. ఇక బహిష్కరణలు, బెదిరింపులపై మానవ హక్కుల సంఘాలు స్పందించినా, ప్రభుత్వ స్థాయిలో స్పందన లేదు. ఇలాంటి అన్యాయాలను అరికట్టాలంటే కేవలం ప్రజల ఆక్రోశం చాలదు, చట్టపరమైన చర్యలు అవసరం. విడిసీలపై నియంత్రణ చట్టం. వీడీసీల కార్యకలాపాలను నియంత్రించే ప్రత్యేకచట్టం తీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. పోలీసులకు ప్రత్యేక హోదా. గ్రామీణ హింస, బెదిరింపుల విషయంలో విచారణకు ప్రత్యేక పోలీసు విభాగం ఏర్పాటు చేయాలి. దళిత భూముల కొనుగోలు చట్టబద్ధంగా ఆపేందుకు ప్రత్యేక నిబంధనలు తీసుకురావాలి. ఊరి బహిష్కరణలపై సామాజిక బహిష్కరణ వంటి చర్యలు తీసుకునే వారికి చట్టబద్ధంగా శిక్షలు విధించేలా చట్టాన్ని కఠినతరం చేయాలి. ఒక వ్యక్తిని కుల ఆ ధారంగా అవమానించడం, దూషించడం, బహిష్కరించడం, ఊరు నుంచి తరిమేయడం, “అంటరానివోడవు” అంటూతక్కువచేసిమాట్లాడటం,అత్యాచారాలు, వివక్ష, మరియు మానవ హక్కుల ఉల్లంఘనలు. భారత రాజ్యాంగం మరియు భారత శిక్షాస్మృతి ప్రకారం ఇవి శిక్షార్హమైన నేరాలు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14, 15, 17, 21. సమానత్వ హక్కు చట్టం ముందు ప్రతి ఒక్కరికి సమాన హక్కు కలదు. కులమూ, మతమూ, జాతీ, లింగమూ ఆధారంగా వివక్ష నిషిద్ధం.

ఆర్టికల్ 15(2): పబ్లిక్ ప్రదేశాల్లో ప్రవేశం, సేవల్లో వివక్ష నిషిద్ధం.

ఆర్టికల్ 17: అంటరానితనానికి వ్యతిరేకంగా స్పష్టమైన నిషేధం. దీనికి అనుగుణంగా “అంటరానితన నిర్మూలన చట్టం – 1955” రూపొందించబడింది.

ఆర్టికల్ 21: ప్రతి ఒక్కరికీ జీవన హక్కు, గౌరవంతో బ్రతికే హక్కు. ఎస్సి, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం, 1989

ఈ చట్టం ముఖ్యంగా దళితులు, ఆదివాసీలపై జరుగుతున్న దాడులు, అవమానాలు, బహిష్కరణలు వంటివి నిరోధించేందుకు తీసుకువచ్చారు. ఈ చట్టం ప్రకారం కింది చర్యలు నేరంగా పరిగణించబడతాయి ,కుల పరంగా దూషించటం.”అంటరాని” అని పిలవడం. ఊరినుంచితరిమివేయడం. పబ్లిక్,ప్రదేశాల్లో అవమానించడం. సామాజికంగా బహిష్కరించడం. కనీసం 6 నెలల నుండి జీవిత ఖైదు వరకూ శిక్ష పడవచ్చు. దోషికి జరిమానా కూడా విధించవచ్చు. దీన్ని నాన్-బెయిలబుల్ నేరంగా పరిగణిస్తారు. ఐపిసి సెక్షన్లు(భారతశిక్షాస్మృతి)

ఐపిసి 153ఏ,కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టడం ు 3 ఏళ్ల వరకు శిక్ష.

ఐపిసి 505(2), సామాజిక గ్రూపుల మధ్య శాంతిని భంగపెట్టే వ్యాఖ్యలు ు 3 ఏళ్ల వరకు శిక్ష.

ఐపిసి 504,ఉద్దేశపూర్వకంగా అవమానించడం, ఘర్షణకు దారి తీయడం ు 2 ఏళ్ల వరకు శిక్ష.

ఐపిసి 506,బెదిరింపులు ు 2 ఏళ్ల వరకు శిక్ష లేదా జరిమానా.

**మరిన్ని నిబంధనలు:** బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయవచ్చు. %ూజ, ూు% కేసుల్లో ప్రత్యేక పోలీసు అధికారుల విచారణ అవసరం. చట్టం ప్రకారం బాధితుడికి న్యాయ సహాయం, భద్రత, నష్టపరిహారం లభించాలి. ఈ చట్టం క్రింద కేసుల విచారణ ఫాస్ట్ ట్రాక్ కోర్టుల్లో జరగాలి. ఇకతెలంగాణ రాష్ట్రం సమాజ హితాన్ని కోరే శక్తిగా ఎదగాలంటే, గ్రామస్థాయిలోని ఆధిపత్య రాజకీయాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. వీడీసీలకు చట్టంగా ఉన్న హద్దులకంటే ఎక్కువగా ఉన్న అధికారాన్ని వేరే దిశలో మలచాలి. ప్రజలు స్వేచ్ఛగా బతికే హక్కు, అభిప్రాయాన్ని వ్యక్తపరచే హక్కు రాజ్యాంగం కల్పించింది. ఈ హక్కులను పరిరక్షించాల్సింది మన ప్రభుత్వం, మన సమాజం. లేకపోతే%ా% ఈ చీకటి పాలన దుర్మార్గమైన వీడీసీల వ్యవస్థపై ప్రభుత్వం నిఘా ఉంచాలని వీడీసీల రక్షణ కవచంగా వ్యవహరించాల్సిన ప్రజాప్రతినిధులు, అధికారులు కొంతమంది ప్రభావిత వర్గాలకు ఆయుధంగా మారుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టరేట్లు, మరియు మానవ హక్కుల సంఘాలు ఈ దుర్వినియోగాన్ని అరికట్టే విధంగా ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించాల్సిన అవసరం ఉంది.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# 100 డ్రోన్లతో మాస్కోపై విరుచుకుపడ్డ ఉక్రెయిన్

## మాస్కోలో విమానాశ్రయాల మూసివేసిన రష్యా

మాస్కో: యుద్ధం ముగించేందుకు ఓవైపు అమెరికా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ రష్యా- ఉక్రెయిన్ పరస్పర దాడులు కొనసాగిస్తున్నాయి. ఉక్రెయిన్పై రష్యా భారీస్థాయిలో విరుచుకుపడడంతో..కీవ్ పెద్ద ఎత్తున ప్రతీకార దాడులు చేస్తోంది. తాజాగా ఉక్రెయిన్ 100కు పైగా డ్రోన్లతో మాస్కోలోని డజనుకు పైగా ప్రాంతాలపై విరుచుకుపడింది. అయితే పలు డ్రోన్లను తాము సమర్థవంతంగా కూల్చేసినట్లు రష్యా పేర్కొంది. డ్రోన్ దాడుల కారణంగా మాస్కోకు సమీపంలోని 4 విమానాశ్రయాలను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆ దేశ రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.

మాస్కోలోని ప్రధాన ప్రాంతాల్లో ఉక్రెయిన్ దాడుల వల్ల మరో తొమ్మిది ప్రాంతీయ విమానాశ్రయాలు కూడా స్వల్పంగా ధ్వంసమయ్యాయని..దీంతో వాటిని మూసేయాల్సి వచ్చిందని రష్యా పౌర విమానయాన సంస్థ రోసావియాట్సియా వెల్లడించింది. మరోవైపు రష్యా సరిహద్దు వద్ద ఉన్న ఉక్రెయిన్లోని ఖార్కివ్ నగరంపై రష్యా దళాలు 20కి పైగా డ్రోన్లను ప్రయోగించాయి. ఈ దాడిలో నలుగురు గాయపడగా.. దాదాపు 100 మార్కెట్ స్టాళ్లు ధ్వంసమయ్యాయి. మరో ప్రాంతంలో మాస్కో బాంబులు ప్రయోగించిన ఘటనలో ఏడుగురు పౌరులు గాయపడినట్లు స్థానిక అధికారులు పేర్కొన్నారు.

రెండో ప్రపంచయుద్ధ విజయానికి 80వ వార్షికోత్సవం 'విక్టరీ డే' సందర్భంగా మే 8 నుంచి 10 వరకు మూడు రోజులపాటు రష్యా.. ఉక్రెయిన్పై పోరు విరమణను ప్రకటించింది. వాటికన్లో పోప్ ఫ్రాన్సిస్ అంత్యక్రియలకు హాజరైన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ అయి.. శాంతి ఒప్పంద చర్చలు జరిపిన విషయం తెలిసిందే. అనంతరం మాస్కో తన నిర్ణయాన్ని వెలువరించింది. ప్రపంచ దేశాల నేతలు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. చైనా అధ్యక్షుడు జిన్పింగ్ 'విక్టరీ డే'కు ముఖ్య అతిథి అని రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవల పేర్కొన్నారు.



# యుద్ధానికి సన్నద్ధత



- నేడు దేశవ్యాప్తంగా సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్
- 3 కేటగిరీలుగా మాక్ డ్రిల్స్ ప్రాంతాలు విభజన
- పాకిస్థాన్ తో సరిహద్దు రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్ కు ప్రత్యేక సూచనలు జారీ
- (ఐఏఎఫ్) తో హాట్లైన్, రేడియో-కమ్యూనికేషన్ లింక్ల కార్యాచరణ
- కంట్రోల్ రూమ్, షాడో కంట్రోల్ రూమ్ సంసిద్ధత
- కేంద్రం హోం శాఖ కార్యదర్శి సమీక్షా సమావేశం
- హాజరైన సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ

న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ తీసుకునే నిర్ణయాలు పాక్ కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. దౌత్యదాడికి దిగిన భారత్ మరో వైపు యుద్ధానికి సన్నద్ధమవుతున్నట్లు సంకేతాలు ఇస్తుండడంతో పాక్ కు వెన్నులో వణుకు పుడుతుంది. ఈ క్రమంలో భారత ప్రభుత్వం 2025 మే 7న దేశవ్యాప్తంగా 244 గుర్తించబడిన పౌర రక్షణ జిల్లాల్లో భారీ మాక్ డ్రిల్ నిర్వహించబోతోంది. క్షిపణి దాడులు లేదా వైమానిక దాడులు వంటి యుద్ధం లాంటి పరిస్థితులలో సాధారణ ప్రజలు ఎంత త్వరగా, సమర్థవంతంగా స్పందించగలరో పరీక్షించడం దీని ఉద్దేశ్యం.

ఈమేరకు యుద్ధ సన్నద్ధతపై కేంద్ర హోంశాఖ కీలక సమీక్ష నిర్వహించింది. హోంశాఖ కార్యదర్శి గోవింద్మోహన్ నేతృత్వంలో ఈ సమీక్ష చేసింది. సుమారు 244 జిల్లాల్లో మాక్డ్రిల్స్కు సంబంధించిన ఏర్పాట్లపై అధికారులు సమీక్షిస్తున్నారు. ఈ మేరకు సమీక్షకు సివిల్ డిఫెన్స్ డీజీ, ఎన్డీఆర్ఎఫ్ డీజీ సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. బుధవారం అన్ని రాష్ట్రాల్లో సివిల్ మాక్డ్రిల్స్ చేయాలని నిన్న కేంద్రం ఆదేశించింది. కాగా, తాము సన్నద్ధతను సమీక్షించామని సమావేశం అనంతరం జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సభ్యులు ఒకరు చెప్పారు. ఈ నేపథ్యంలో సరిదిద్దాల్సిన అంశాలను గుర్తించామని తెలిపారు.

**మూడు కేటగిరీలుగా మాక్ డ్రిల్స్ ప్రాంతాలు**

బుధవారం మాక్డ్రిల్స్ నిర్వహించే ప్రాంతాలను 3 కేటగిరీలుగా విభజించారు. మొదటి కేటగిరీలో ఢిల్లీ, ముంబయి, సూరత్, వడోదర, కక్రాపూర్, తారాపూర్, తాల్చేర్, కోట, రావత్, చెన్నై, కల్పక్కం, నరోరా జిల్లాలు ఉన్నాయి. రెండో జాబితాలో హైదరాబాద్, విశాఖపట్నం సహా 201 జిల్లాలు ఉన్నాయి. మూడో జాబితాలో 45 జిల్లాలు ఉన్నాయి. ఇక పాకిస్థాన్తో సరిహద్దు ఉన్న రాష్ట్రాలు గుజరాత్, పంజాబ్, హరియాణా, జమ్ముకశ్మీర్కు ప్రత్యేక సూచనలు జారీ చేసింది కేంద్ర ప్రభుత్వం. క్షిపణి దాడులు లేదా వైమానిక దాడులు వంటి యుద్ధం లాంటి పరిస్థితులలో సాధారణ ప్రజలు ఎంత త్వరగా, సమర్థవంతంగా స్పందించగలరో పరీక్షించడం దీని ఉద్దేశ్యం. ఈ మాక్ డ్రిల్ నిజ జీవిత దృశ్యాలను ప్రతిబింబిస్తుంది. వైమానిక దాడుల సైరన్లు మోగడం, నగరాల్లో విద్యుత్తు అంతరాయం, ప్రజలు ఆశ్రయం పొందడంలో ప్రాక్టీస్ చేయడం, అత్యవసర సేవలు త్వరగా స్పందించడం వంటివి ఇందులో ఉంటాయి. ఈ మాక్ డ్రిల్ ఉద్దేశ్యం భయాందోళనలను నివారించడం, గందరగోళాన్ని తగ్గించడం, ప్రాణాలను కాపాడటం. మే 7న జరగనున్న ఈ జాతీయ స్థాయి రిహార్సల్ కోసం, హోం మంత్రిత్వ శాఖ అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మే 2, 2025న సూచనలను జారీ చేసింది.

మే 7న దేశంలోని 244 జిల్లాలో రిహార్సల్ నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామ స్థాయి నుంచి ఈ మాక్ డ్రిల్స్ చేపట్టాలని ఆదేశించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో పౌర రక్షణ యంత్రాంగాల సంసిద్ధతను అంచనా వేయడం కోసమే ఈ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొంది స్థానిక పరిపాలన, సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, హోంగార్డ్లు, నేషనల్ క్యాడెట్ కార్ప్స్ , నేషనల్ సర్వీస్ స్కీమ్ , నెహ్రూ యువ కేంద్ర సంఘటన్ , పాఠశాల-కళాశాల విద్యార్థులు ఈ మాక్ డ్రిల్లో పాల్గొంటారు.

ఇటువంటి సన్నాహాలు జాతీయ భద్రత కేవలం సైన్యం బాధ్యత కాదని సూచిస్తున్నాయి. సామాన్య పౌరులు ఏమి చేయాలో, ఎప్పుడు చేయాలో, సంయమనం ఎలా పాటించాలో తెలుసుకున్నప్పుడు, మొత్తం దేశం బలం పెరుగుతుంది. ఇది దాడి అనంతర ప్రతిచర్య మాత్రమే కాదు, దాడికి ముందు అవగాహనలో భాగం. సున్నితమైన ప్రాంతాలు, సంస్థలలో సైరన్లను పరీక్షిస్తారు. తద్వారా దాడి జరిగినప్పుడు సాధారణ ప్రజలను అప్రమత్తం చేయవచ్చు. డ్రాప్-అండ్-కవర్, సమీపంలోని షెల్టర్లను గుర్తించడం, ప్రథమ చికిత్స, సైకలాజికల్ మేనేజ్ మెంట్ గురించి ప్రజలకు బోధించడానికి పాఠశాలలు, కార్యాలయాలు, కమ్యూనిటీ సెంటర్లలో వర్క్షాప్లు నిర్వహిస్తారు.ఒక వేళ రాత్రిపూట వైమానిక దాడి జరిగితే నగరాన్ని శత్రువుల దృష్టి నుంచి దాచగలిగేలా విద్యుత్తు అకస్మాత్తుగా ఆపివేయబడుతుంది. ఈ సాంకేతికత చివరిసారిగా 1971 బంగ్లాదేశ్ విముక్తి యుద్ధంలో ఉపయోగించబడింది. ఉపగ్రహ లేదా వైమానిక నిఘాను నివారించడానికి సైనిక స్థావరాలు, కమ్యూనికేషన్ టవర్లు, విద్యుత్ ప్లాంట్లు వంటి వ్యూహాత్మక భవనాలను మాస్క్ చేస్తారు. వాస్తవ పరిస్థితుల్లో తలెత్తే అడ్డంకులను గుర్తించగలిగేలా అధిక ప్రమాదకర ప్రాంతాల నుంచి సురక్షిత ప్రాంతాలకు తరలింపు నిర్వహిస్తారు.

**మాక్ డ్రిల్స్ :** పాకిస్థాన్పై భారత్ ప్రతీకార దాడులు చేయవచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాక్ కూడా ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తోంది. సమాచార మంత్రిత్వ శాఖ వివరాల ప్రకారం, ఎయిర్-రెయిడ్ హెచ్చరిక సైరెన్ల గురించి, ప్రతికూల పరిస్థితుల్లో పౌరులకు వారిని వారు ఎలా కాపాడుకోవాలో ట్రైనింగ్ ఇవ్వడం, బంకర్లు- ట్రెంచ్లను శుభ్రం చేసుకునే సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ ఉంటాయి. అంతేకాకుండా క్రాష్ బ్లాకౌట్స్, కీలకమైన ప్లాంట్లు, ఇన్స్టాలేషన్ల వద్ద ముందస్తుగా శత్రువులకు దొరకకుండా జాగ్రత్త పడటం, అత్యవసర సమయంలో మనుషులను తరలించే ప్రణాళికలు గురించి ఈ డ్రిల్స్ ఉంటాయి.ఇక, సైన్యం పరంగా మాక్ డ్రిల్స్ భాగంగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) తో హాట్లైన్, రేడియో-కమ్యూనికేషన్ లింక్ల కార్యాచరణ, కంట్రోల్ రూమ్లు, షాడో కంట్రోల్ రూమ్ల సంసిద్ధతను పరీక్షిస్తారు.

**హైదరాబాద్, వైజాగ్లపై పాక్ టార్గెట్** ఇక, తెలుగు రాష్ట్రాలకు చెందిన హైదరాబాద్, వైజాగ్లు కేటగిరి 2 లో ఉన్నాయి. అంటే, యుద్ధమే మొదలైతే.. పాకిస్తాన్ ప్రధానంగా టార్గెట్ చేసే ప్రాంతాల్లో.. మన రెండు నగరాలు కూడా ఉంటాయని అంచనా వేస్తోంది. కేంద్ర హోంశాఖ ఆదేశాలతో బుధవారం హైదరాబాద్, విశాఖపట్నంలో వార్ సన్నద్ధతపై మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. మాక్ డ్రిల్ ఎలా చేపట్టాలనే దానిపై రాష్ట్ర అధికారులు, పోలీసులు, ఫైర్ సిబ్బందికి తగు సూచనలు చేసింది కేంద్రం. సిటీ మొత్తం కాకుండా.. నగరంలో ఏయే ప్రాంతాల్లో మాక్ డ్రిల్ చేయాలి.. ఏయే ప్లేసెస్పై అటాక్ జరిగే అవకాశం ఉంది.. అనే జాబితాను కూడా కేంద్ర హోంశాఖ ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు అందజేసినట్టు సమాచారం. కేంద్ర ఆదేశాలకు అనుగుణంగా బుధవారం మాక్ డ్రిల్ నిర్వహణ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**మాక్ డ్రిల్ ఎలా చేస్తారంటే..** రియల్ వార్ వస్తే ఎలా రియాక్ట్ అవ్వాలో ప్రాక్టీస్ చేసేందుకే ఈ మాక్ డ్రిల్. ముందుగా కరెంట్ ఆఫ్ చేస్తారు. మొబైల్ సిగ్నల్స్ బ్లాక్ చేస్తారు. ట్రాఫిక్ దారి మళ్లిస్తారు. ప్రజలను అలర్ట్ చేస్తారు. వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తారు. బుధవారం యుద్ధం తరహా ఎమర్జెన్సీ క్రియేట్ చేసి.. పోలీసులు, పారా మిలటరీ విభాగాలు ఎలా వ్యవహరించాలో మాక్ డ్రిల్తో చెక్ చేయనున్నారు.

**విశాఖ హాట్ స్పాట్ :** విశాఖలో నావీ బేస్ ఉంది కాబట్టి.. పాక్తో యుద్ధం వస్తే.. వైజాగ్ను కచ్చితంగా టార్గెట్ చేయొచ్చని అంచనా వేస్తున్నారు. ముంబై, చెన్నై, విశాఖ లాంటి సముద్ర తీర నగరాలపై యుద్ధ నౌకలతో అటాక్ చేసే ప్రయత్నం జరగొచ్చు. అటు, హైదరాబాద్లో %ణ=ణూ%, సికింద్రాబాద్ ఆర్మీ రెజిమెంట్, దుండిగల్ ఎయిర్ఫోర్స్ వింగ్ తదితర వ్యవస్థలు ఉన్నాయి కాబట్టి, భాగ్యనగరంపైనా పాక్ కన్నేయవచ్చు. అందుకే, దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 259 ప్రాంతాల్లో విశాఖపట్నం, హైదరాబాద్లను కూడా చేర్చింది కేంద్రం. బుధవారం మాక్ డ్రిల్.. మినీ యుద్ధం మాదిరి ఉండొచ్చని అంటున్నారు. వార్ టైమ్లో మన వివిధ విభాగాల సన్నద్ధత ఎలా ఉందో ఈ మాక్ డ్రిల్తో తేలిపోనుంది. యుద్ధ పరిస్థితుల్లో ప్రజలు ఎలా స్పందించాలో కూడా అవగాహన కల్పించనున్నారు.

**వాటర్ మైన్ టెస్ట్ సక్సెస్ :** మరోవైపు, భారత్-పాకిస్తాన్ సరిహద్దుల్లో పోటాపోటీగా యుద్ధ విన్యాసాలు చేస్తున్నాయి. ఇండియా మరో స్వదేశీ గ్రౌండ్ వాటర్ మైన్ను విజయవంతంగా టెస్ట్ చేసింది. దీనిని విశాఖపట్నంలోని నావల్ సైన్స్ అండ్ టెక్నాలజికల్ ల్యాబ్స్ అభివృద్ధి చేశారు. డీఆర్డీఓ, ఇండియన్ నేవీ సంయుక్తంగా.. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో మల్టీ ఇన్ఫ్లుయెన్స్ గ్రౌండ్ మైన్ను రూపొందించింది. అండర్ వాటర్లో తక్కువ శబ్దంతో పేలడం, మూడు సెన్సర్లు కలిగి ఉండటం ఈ మైన్ ప్రత్యేకత. ఇవి వార్ షిప్స్, సబ్మెరైన్ల కదలికలను ఈజీగా గుర్తించేందుకు సాయపడతాయి. అంతేకాకుండా అత్యాధునిక ఎలక్ట్రానిక్ వ్యవస్థతో తయారుచేసిన ఈ మైన్.. సేకరించిన డేటాను ప్రాసెస్ చేసి, సులభంగా లక్ష్యాన్ని చేరుకోగలుగుతుంది. ఈ పరీక్ష విజయవంతం కావడంతో.. భారత

# సుప్రీంకోర్టు జడ్జీల ఆస్తులు వెల్లడి

## వివరాలను వెబ్ సైట్ లో ఉంచిన సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : న్యాయ వ్యవస్థలో పారదర్శకతను పెంపొందించే దిశలో న్యాయమూర్తుల ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు వెల్లడించింది. న్యాయమూర్తులు స్వయంగా ఇచ్చిన ఆస్తుల వివరాలను సర్వోన్నత న్యాయస్థానం తన వెబ్సైట్లో ఉంచినట్లు వివరించింది. త్వరలో రిటైర్ కానున్న చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాకు 55 లక్షల 75వేల రూపాయల ఫిక్సిడ్ డిపాజిట్లు, రూ.14,000 విలువైన షేర్లు ఉన్నట్లు తెలిపింది. దక్షిణ ఢిల్లీలో మూడు పడక గదుల ఫ్లాట్, కామన్ వెల్త్ విలేజ్లో నాలుగు పడక గదుల ఫ్లాట్, హిమాచల్ ప్రదేశ్లోని డలౌసీలో ఇల్లు ఉన్నట్టు తెలిపింది. 250 గ్రాముల బంగారం, 2 కిలోల వెండి ఆభరణాలు, మారుతి స్విఫ్ట్ కారు ఉన్నట్టు వివరించింది. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్లో కోటి 6 లక్షలు, జీపీఎఫ్లో కోటి 77 లక్షలు, రూ.29,625 %LIC% మనీ బ్యాక్ పాలసీ వార్షిక ప్రీమియం ఉన్నట్టు వెల్లడించింది.ఈ నెల 13న ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టనున్న న్యాయమూర్తి జస్టిస్ BR గవాయ్కు బ్యాంకుల్లో 19.63 లక్షలకుపైగా నగదు, రూ.5.25 లక్షల విలువైన బంగారు ఆభరణాలు వెల్లడించింది. మహారాష్ట్ర అమరావతిలో తన తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఇల్లు, ముంబయి, ఢిల్లీలో ఫ్లాట్లు ఉన్నట్టు తెలిపింది. ఆయన భార్య వద్ద రూ.29.70 లక్షల విలువైన ఆభరణాలు, రూ.61,320 నగదు డిపాజిట్ ఉన్నాయని వివరించింది.

కాగా, ఈ ఏడాది నవంబర్ 24న భారత ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్న జస్టిస్ సూర్యకాంత్కు నాగ్పూర్, అమరావతిలో వ్యవసాయ భూములు ఉన్నట్టు పేర్కొంది. చండీగఢ్ సెక్టార్ 10లో ఇల్లు, పంచకులాలో 13 ఎకరాల వ్యవసాయ భూమి, గురుగ్రామ్లో ఒక ఫ్లాట్ ఉన్నాయని జస్టిస్ సూర్యకాంత్ తెలిపారు. రూ.4.11 కోట్ల విలువైన స్థిర డిపాజిట్లు, 100 గ్రాముల విలువైన బంగారు ఆభరణాలు, మూడు విలువైన గడియారాలు ఉన్నాయని చెప్పారు. మరో న్యాయమూర్తి జస్టిస్ కేవీ విశ్వనాథన్కు రూ.120 కోట్లకు పైగా పెట్టుబడులు, ఢిల్లీలోని సఫ్దర్జంగ్ డెవలప్మెంట్ ఏరియా, గుల్మోహర్ పార్క్లో పలు ఆస్తులు, తమిళనాడులోని కోయంబత్తూరులో ఒక అపార్ట్మెంట్ ఉన్నట్లు తెలిపింది. ఈ వెబ్సైట్లో న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటనే కాకుండా హైకోర్టులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఎంపిక ప్రక్రియ, హైకోర్టు కొలీజియానికి అప్పగించిన బాధ్యతల వివరాలు సహా ఇతర సమాచారాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. కాగా సుప్రీంకోర్టులోని మొత్తం 33 న్యాయమూర్తుల్లో ఇప్పటివరకు 21 మంది తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఇటీవల ఢిల్లీ హైకోర్టు జడ్జిగా విధులు నిర్వహించిన జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో భారీ మొత్తంలో నగదు లభ్యమైంది. ఈ ఆరోపణలతో న్యాయవ్యవస్థ విశ్వసనీయతపై అనుమానాలు రేపిన నేపథ్యంలో న్యాయమూర్తులు ఈ నిర్ణయం తీసుకున్నారు.

### నేడు ప్రధాని మోడీ నేతృత్వంలో

# కేంద్ర కేబినెట్ కీలక భేటీ

**త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్తో ప్రధాని సమావేశాలు**

**భారత్ - పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తత నడుమ కీలక నిర్ణయాలకు చాన్స్**

**ఇప్పటికే దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ కి ఆదేశాలు జారీ**



న్యూఢిల్లీ : పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు కేంద్ర క్యాబినెట్ కీలక సమావేశం జరగనుంది. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షత ఈ సమావేశం జరుగబోతోంది. పాకిస్తాన్పై సైనిక చర్య తీసుకుంటారనే ఊహాగానాల నడుమ ఈ భేటీకి ప్రాధాన్యత ఏర్పడింది. ఇప్పటికే, త్రివిధ దళాల అధిపతులు, ఎన్ఎస్ఏ అజిత్ ధోవల్తో ప్రధాని మోడీ కీలక సమావేశాలు నిర్వహించారు. మరోవైపు భారత్ వరస ఆంక్షలతో పాకిస్తాన్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. క్యాబినెట్ సమావేశంలో భారత్, పాక్ ఉద్రిక్తత కీలకం కాబోతోంది. ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారనేది ఆసక్తిగా మారింది. ఇప్పటికే, బుధవారం దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్కు కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. దేశవ్యాప్తంగా 259 ప్రదేశాల్లో మాక్ డ్రిల్స్ జరగబోతు న్నాయి. యుద్ధం వస్తే ప్రజలు తమని తాము ఎలా కాపాడుకోవాలనే దానిపై ఈ డ్రిల్స్ జరుగుతున్నాయి. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత వరసగా సమావేశాలతో కేంద్రం బిజీగా ఉంది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షాలతో ప్రధాని కీలక చర్చలు నిర్వహించారు. త్రివిధ దళాలతో ఇటీవల జరిగిన సమావేశంలో సైన్యానికి ప్రధాని పూర్తి స్వేచ్ఛనిచ్చారు. ఈ నేపథ్యంలో రేపు జరిగే క్యాబినెట్ సమావేశంలో పాకిస్తాన్ టార్గెట్గా కీలక నిర్ణయాలు ఉండబోతున్నట్లు తెలుస్తోంది.

# పీఎం మోడీతో అజిత్ డోభాల్ భేటీ



న్యూఢిల్లీ : పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ల మధ్య ఉద్రిక్తతలు భగ్గుమంటున్నాయి. ఆ దాడికి భారత్ బదులిచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో మంగళవారం మరో కీలక సమావేశం జరిగింది. ప్రధాని నరేంద్రమోదీ )తో జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ భేటీ అయ్యారు. ప్రస్తుత భద్రతా పరిస్థితిపై చర్చించారు. వీరిద్దరి మధ్య భేటీ జరగడం 48 గంటల్లో ఇది రెండోసారి కావడం గమనార్హం.ఇదిలాఉంటే.. కేంద్ర హోంశాఖ కూడా కీలక సమావేశం నిర్వహించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలనే దానిపై పౌరుల్ని సమాయత్తం చేసేందుకు మే 7న (బుధవారం) మాక్డ్రిల్ అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు నిన్న కేంద్రహోం శాఖ ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడి తప్పిదం చేసినవారికి, ఘోర కుట్రలో భాగస్వాములైన వారికి కనీవినీ ఎరగని చావుదెబ్బ తప్పదని హెచ్చరించిన భారత ప్రధాని నరేంద్రమోదీ.. ఆ దిశగా కీలక నిర్ణయాలు తీసుకునేలా కనిపిస్తున్నారు. ఈ క్రమంలో రేపు నిర్వహించనున్న మాక్ డ్రిల్స్లో అధికారులతో పాటు సివిల్ డిఫెన్స్ వార్డెన్లు, వాలంటీర్లు, హోంగార్డులు, ఎన్సీసీ/ ఎన్ఎస్ఎస్, నెహ్రూ యువకేంద్రాలు, కళాశాలలు/ పాఠశాలల విద్యార్థులను దీనిలో భాగస్వాముల్ని చేయనున్నారు. శత్రుదాడి జరిగినప్పుడు స్వీయరక్షణతో పాటు విద్యార్థులు, యువకులు ఎలా ప్రతిస్పందించాలో అవగాహన కల్పించాలని హోంశాఖ తెలిపింది.

# మోడీకి ఉగ్రదాడి ముందే తెలుసు..

**దాడి గురించి ఇంటెలిజెన్స్ నివేదికలు ఉన్నాయి.. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే.. సంచలన వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : జమ్మూ కాశ్మీర్ పహల్గామ్లో జరిగిన ఉగ్రదాడి గురించి ప్రధాని నరేంద్రమోడీకి ముందే సమాచారం ఉందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి మూడు రోజుల ముందే ఇంటెలిజెన్స్ సమాచారం ఉందని, ఆ తర్వాత ఆయన జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి తన పర్యటనను రద్దు చేసుకున్నారని మంగళవారం ఆరోపించారు. ఏప్రిల్ 22న పహల్గామ్ దాడి జరగడానికి మూడు రోజులు ముందే ప్రధానికి ఇంటెల్ నివేదిక పంపినట్లు ఖర్గే తెలిపారు.

"ఈ దాడిలో ఇంటెలిజెన్స్ వైఫల్యం ఉంది. ప్రభుత్వం దీనిని అంగీకరించింది. వారికి దీని గురించి తెలిస్తే ఎందుకు ఏం చేయలేదు.? దాడికి మూడు రోజుల ముందే ప్రధాని మోడీకి ఇంటెలిజెన్స్ నివేదిక పంపించినట్లు నాకు సమాచారం అందింది. అందువల్లే ఆయన కాశ్మీర్ పర్యటనను రద్దు చేసుకున్నారు. దీనిని నేను ఒక న్యూస్ పేపర్లో చదివాను" అని ఖర్గే అన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. దీనిలో నిఘా వైఫల్యం ఉందని ప్రభుత్వం అంగీకరించిందని ఖర్గే చెప్పారు.

ఏ నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ మద్దతు పార్టీల కన్నా దేశమే ముఖ్యమన్న ఖర్గే, పాకిస్థాన్కు వ్యతిరేకంగా ఎలాంటి నిర్ణయం తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తుందని చెప్పారు. ఇందిరా గాంధీ, మహాత్మా గాంధీ దేశం కోసం ప్రాణాలు అర్పించారని, సోనియా గాంధీ దేశం కోసం ఎంతో చేశారని గుర్తు చేశారు. సోనియా గాంధీ రెండు సార్లు ప్రధానమంత్రి పదవిని వదులుకున్నారని అన్నారు.'50శాతం కోటాను తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలి'ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడమే మోదీ ప్రభుత్వ పాలసీ అని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ సామాజిక వర్గాల నుంచి ఉద్యోగాలను లాగేసుకుంటుందని విమర్శించారు. రిజర్వేషన్లపై ఉన్న 50శాతం కోటాను తొలగించేందుకు రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన నాయకులను బెదిరించే చర్యలను మోదీ పాల్పడకూడదని తెలిపారు. తాము పేద ప్రజలు, గిరిజనుల అభివృద్ధి కోసం పోరాడుతున్నామని అన్నారు.

దాడి తర్వాత అన్ని రాజకీయ పార్టీలతో కేంద్రం అఖిల పక్ష భేటీ నిర్వహించింది. ఈ భేటీలో ప్రతిపక్ష నాయకుల ప్రశ్నలకు సమాధానంగా.. పహల్గామ్ సమీపంలోని బైసరన్ ప్రాంతాన్ని తెరవడానికి ముందు స్థానిక అధికారులు భద్రతా సంస్థలకు సమాచారం ఇవ్వలేదని ప్రభుత్వం చెప్పినట్లు తెలుస్తోంది. పహల్గామ్లో ఘోరమైన ఉగ్రవాద దాడికి కొన్ని రోజుల ముందు.. పర్యాటకులను, ముఖ్యంగా జబర్వాన్ శ్రేణి పర్వత ప్రాంతంలోని శ్రీనగర్ శివార్లలోని హోటళ్లలో బసచేసే వారిని ఉగ్రవాదులు టార్గెట్ చేస్తే అవకాశం ఉందని నిఘా వర్గాలు గుర్తించాయి.

# కుల ఆధారిత రిజర్వేషన్లు రైలు బోగీల్లాంటివి

**లోపలి వ్యక్తులు ఇతరులను లోనికి రానివ్వరు : సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**



న్యూఢిల్లీ : భారతదేశంలో అమలవుతున్న రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. దేశంలో కుల ఆధారిత రిజర్వేషన్లు రైలు బోగీల్లాం టివని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఆ కంపార్ట్మెంట్లోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరని పేర్కొంది.మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓబీసీ రిజర్వేషన్లపై విచారణలో భాగంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. మహారాష్ట్రలో చివరి సారిగా 2016-17లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి. ఓబీసీ కోటా విషయంలో జరుగుతోన్న న్యాయ పోరాటం లో ఎన్నికల నిర్వహణలో జాప్యం జరుగు తోంది. ఓబీసీలకు 27 శాతం కోటాను అమలు చేయడం కోసం మహారాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డినెన్స్ను 2021లో సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ఓబీసీలకు సంబంధించిన డేటా ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వం ఉపయోగించడం లేదని తాజాగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన అధికారుల ద్వారా స్థానిక సంస్థలను ఏకపక్షంగా నడుపుతోందని ఆరోపించారు. ఈ క్రమంలోనే భారత్లో అమలవుతున్న రిజర్వేషన్లు రైలు కంపార్ట్మెంట్ల మాదిరిగా మారాయని జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. అందులోకి ప్రవేశించిన వ్యక్తులు ఇతరులను లోపలికి రానివ్వరని అన్నారు. అయితే ప్రభుత్వాలు మరిన్ని వెనకబడిన తరగతులను గుర్తించాలని ఆయన అన్నారు. దేశంలో రాజకీయంగా, ఆర్థికంగా, సామా జికంగా వెనకబడిన వ్యక్తులు ఉన్నారని, వారు రిజర్వేషన్ ప్రయోజనం ఎందుకు పొందకూడదని ఆయన ప్రశ్నించారు. నాలుగు వారాల్లోగా స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ను సుప్రీంకోర్ట్ ద్విసభ్య ధర్మాసనం ఆదేశించింది.


కాంగ్రెస్ పార్టీ దేశంలో కుల గణన జరగాలని చాలా కాలంగా డిమాండ్ చేస్తోంది. అంటోంది. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికే ఆ ప్రక్రియను ప్రారంభించింది కూడా. దీనితో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కూడా కుల గణన పట్ల సుముఖత వ్యక్తం చేసింది. తదుపరి జనాభా లెక్కల్లో కుల గణన చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రిజర్వే షన్లపై సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

### రోడ్డు ప్రమాద బాధితులకు

# రూ.1.5 లక్షల వరకూ ఉచిత వైద్యం..

**కొత్త పథకం ప్రకటించిన కేంద్రం**

**త్వరలో అమల్లోకి వస్తుందన్న కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీ**



న్యూఢిల్లీ : రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం ఎప్పటి నుంచి మే 5, 2025 సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్లెస్ ట్రీట్మెంట్ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది.

రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.

ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుంది. ప్రభుత్వం ''నియమించిన'' ఆసుపత్రులలో మాత్రమే ఈ సౌకర్యం పూర్తిగా వర్తిస్తుంది. ఒక నివేదిక ప్రకారం, ఈ పథకాన్ని అమలు చేయడానికి జాతీయ ఆరోగ్య అథారిటీ (%చీనూ%) రాష్ట్ర పోలీసులు, ఆసుపత్రులు, రాష్ట్ర ఆరోగ్య సంస్థతో కలిసి పనిచేస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 5 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారు. దాదాపు 4 లక్షల మంది తీవ్రంగా గాయపడుతున్నారు. అధికారిక గణాంకాల ప్రకారం, రోడ్డు ప్రమాదాల వల్ల ఎక్కువగా నష్టపోతోంది ద్విచక్ర వాహనదారులు, పాదచారులే.



# సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశ్యం ఏమిటి?

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రం దివాళా తీసిందని పదేపదే చెప్పడం వెనుక అసలైన ఉద్దేశ్యం ఏమిటి అని బి జె ఎల్ పి నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెఎల్పీ నాయకుడు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఇది ఓ పకడ్బందీ స్కెచ్లా కనిపిస్తోంది. ఒకవైపు ప్రజలను ప్రిపేర్ చేస్తున్నట్టు, మరోవైపు ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల మీదకు ప్రజలను ఉసిగొల్పుతున్నట్లుగా పకడ్బందీ ప్లాన్ చేసినట్లు కనపడుతోంది.

ఇచ్చిన హామీలను తప్పించుకునే కుతంత్రంగా.. ఒకవైపు ఉద్యోగులను భయపెడుతూ, బ్లాక్ మెయిల్ చేస్తూ.. మరోవైపు ప్రజలలో ఆర్థిక సంక్షోభ భయం రేకెత్తించి సంక్షేమాన్ని తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తోంది. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కేందుకు ఈ ధోరణి భాగమని స్పష్టంగా కనిపిస్తోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఇదే విధంగా మాట్లాడుతున్నరు. అధికారం కోసం అనేక హామీలిచ్చి.. ఈరోజు ఏదోరకంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు.. దివాళా తీసింది.. సంక్షేమ పథకాలను ఇవ్వలేమనట్లుగా ప్రజలను ప్రిపేర్ చేస్తున్న పరిస్థితి చూస్తే దీని వెనుక పెద్ద కుట్రే ఉంది. సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రానికి భరోసా కల్పించాల్సింది పోయి.. ప్రజల్ని ఉద్యోగస్తుల మీదకు ఉసిగొల్పే ప్రయత్నం చేస్తున్నడు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దివాళా తీసిందని రాష్ట్ర ప్రజల పరువు తీయాలని చూస్తున్నడు.బడా కాంట్రాక్టర్లకు వేలకోట్ల రూపాయలతో బి-ట్యాక్సులు తీసుకొని బిల్లులు పాస్ చేసినప్పుడు కనపడలేదా ఈ సమస్య..? రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్.. రైతు భరోసా ఏది కట్ చేయాలా అని అడుగుతుండటం సిగ్గుచేటు.ఉద్యోగులకు జీతభత్యాలు, పెండింగు బిల్లులు, రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ ఇవ్వకుండా, ప్రజల ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలకు అడ్డుపెడుతుండమంటే.. ఇంతకంటే మోసం, దగా మరొకటి లేదు. పీసీసీ నాయకులుగా ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి తో పాటు ఆ పార్టీ నాయకులు ఉత్తమ్, భట్టి విక్రమార్కలు రాష్ట్రంలో రూ. 5.29 లక్షల కోట్ల అప్పులున్నాయని చెప్పారు.



# నిధులు కేటాయించండి

- పునరుత్పాదక ఇంధన రంగంలో రాణిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి సౌర పంపు సెట్లను భారీగా నిధులు కేటాయించాలి
- న్యూఢిల్లీలో నూతన, పునరుత్పాదక ఇంధన వనరుల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిని కలిసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- తెలంగాణ రాష్ట్ర అవసరాలను అనుగుణంగా చర్యలు చేపట్టాలని కోరుతూ కేంద్ర మంత్రికి మూడు ప్రత్యేక వినతుల సమర్పణ
- వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు సహకారం అందించాలి
- కుసుం-ఎ పథకం కింద రాష్ట్రానికి మరిన్ని కేటాయింపులు ఇవ్వాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, బ్యూరో ప్రతినిధి: తెలంగాణలో వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్ సరఫరాతో పాటు, భవిష్యత్ అవసరాల దృష్ట్యా పునరుత్పాదక ఇంధన రంగాన్ని బలోపేతం చేసేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం పటిష్ట కార్యాచరణను అమలుచేస్తున్నది. ఇందులో భాగంగా నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారు నేడు కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి గారిని కలిసి మూడు ముఖ్యమైన వినతిపత్రాలు అందజేశారు.

దేశంలోనే అత్యంత వేగంగా పురోగమిస్తూ, అన్ని రంగాల్లో సత్తా చాటుతున్న తెలంగాణ రాష్ట్రానికి తగు రీతిలో కేంద్రం సహాయ, సహకారాలు అందించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర మంత్రిని కోరారు.

కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమర్పించిన వినతుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ముందే నిర్ణయించిన విధంగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 కే డబ్ల్యు నుండి 2 ఎండబ్ల్యూ ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్ల స్థాపన కోసం విజ్ఞప్తి చేశారు. ఎంఎన్ఆర్ఈ ముందే నిర్ణయించినట్లుగా పిఎం కుసుం కంపోనెంట్ ఎ కింద 500 కే డబ్ల్యు నుండి 2 ఎండబ్ల్యూ ల సామర్థ్యం కలిగిన మొత్తం 4 వేల మెగావాట్ల సోలార్ పవర్ ప్లాంట్లను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి విన్నవించారు.

ఎంఎన్ఆర్ఈ ఈఓఐ పీరియడ్ ప్రకారం పునః సమీక్ష అనంతరం కేటాయింపులను 4000 మెగావాట్ల నుండి 1000 మెగావాట్లకు తగ్గించి ఇవ్వాలని సమాచారం అందిందని అలా తగ్గించి ఇస్తే రాష్ట్రం నిర్ధారించుకున్న లక్ష్యాల పై తీవ్ర ప్రభావం పడే పరిస్థితులున్నందున కేంద్రం ఆచుతూచి వ్యవహరించాలని కోరారు. పునరుత్పాదక ఇందన రంగంలో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ఫలితాలను దృష్టిలో వుంచుకుని కేటాయింపులు చేయాలని డిప్యూటీ సీఎం కేంద్రమంత్రిని కోరారు.

2. పిఎం కుసుం కంపోనెంట్ (బి) కింద ఒక లక్ష సౌర పంపు సెట్ల కేటాయింపుల కోసం వినతి. రాష్ట్రంలోని వ్యవసాయరంగానికి సాగునీటి కల్పనకు శాశ్వత పరిష్కారంగా సౌర పంపుసెట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్రం భావిస్తున్నదనీ ఈ నేపథ్యంలో పిఎం కుసుం కంపోనెంట్ బి కింద 1 లక్ష సౌర పంపు సెట్లను స్థాపించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్ను ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని తెలిపారు. రాష్ట్ర వాటా నిధులు కేటాయించడానికి సిద్ధంగా ఉన్నట్లు కేంద్రమంత్రికి వివరించారు. గిరిజనుల సాగు భూముల్లో విద్యుత్ లైన్ల స్థాపనకు అటవీ చట్టాలు ఆటంకంగా వున్నందున ఈ దిశగా కేంద్రం సహృదయంతో సహకరించాలని ఉప ముఖ్యమంత్రి కేంద్రాన్ని కోరారు.

పిఎం కుసుం కంపోనెంట్ సి కింద 2 లక్షల పంపు సెట్ల కేటాయింపు కోసం వినతి. పిఎం కుసుం కంపోనెంట్ సి కింద తెలంగాణ రాష్ట్రానికి 2 లక్షల పంపు సెట్లన కేటాయించాలని ఉప ముఖ్యమంత్ర భట్టి విక్రమార్క కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషిని కోరారు. ఇప్పటికే రాష్ట్రంలో 28 వ్యవసాయరంగ సాగునీటి అవసరాల కోసం లక్షల పంపు సెట్లు వినియోగంలో వున్నందున సాంప్రదాయ విద్యుత్ రంగం పై భారాన్ని నివారించేందుకు గాను వీటి అవసరాన్ని కేంద్రమంత్రికి వివరించారు. వ్యవసాయరంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అత్యుత్తమ వార్షిక పురోగతి రేటును సాధించడంతో పాటు ఆహార ధాన్యాల ఉత్పత్తిలో రైస్ బౌల్ ఆఫ్ ఇండియా గా అవతరించిన విషయాన్ని ఉప ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. రైతు భరోసా వంటి ఎన్నో ప్రతిష్టాత్మక కార్యక్రమాలను అమలు చేస్తూ, వ్యవసాయరంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా నిబద్ధతతో పనిచేస్తున్న రాష్ట్రానికి కేంద్ర సహకారం తోడైతే మరిన్ని అద్భుతాలు చేసేందుకు వీలవుతుందని వివరించారు.

# సీఎం ప్రజావాణి పని తీరు భేష్

- బీహార్ లోనూ ఇదే తరహా పద్ధతి అమలుకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తాం
- బీహార్ గ్రూప్-1 అధికారుల బృందం
- సీఎం ప్రజావాణి గురించి వివరించిన ఇంచార్జ్ చిన్నారెడ్డి, దివ్య



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బీహార్ రాష్ట్ర గ్రూప్ -1 అధికారులు మంగళవారం హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో సీఎం ప్రజావాణి ని సందర్శించారు. సీఎం ప్రజావాణి అమలు జరుగుతున్న తీరుతెన్నులను పరిశీలించారు. సీఎం ప్రజావాణి గురించి ఇంచార్జ్, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి గారు, స్టేట్ నోడల్ అధికారి దివ్య దేవరాజన్ వారికి వివరించారు. సీఎం ప్రజావాణి పని తీరు పట్ల బీహార్ అధికారులు చాలా ఇంప్రెస్ అయ్యారు. సీఎం ప్రజావాణి అమలు బాగుందని, ఇలాంటి మంచి కార్యక్రమం ఏ రాష్ట్రంలోనూ లేదని బీహార్ గ్రూప్-1 అధికారుల బృందం అభిప్రాయపడింది. బీహార్ రాష్ట్రంలోనూ ఇదే తరహా పద్ధతులు అమలు చేసేందుకు అక్కడి ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ సీఎం ప్రజావాణిలో నమోదయ్యే పిటిషన్స్ లో 68 శాతం పరిష్కారం అవుతున్నాయని, ప్రస్తుతం ఫస్ట్ క్లాస్‌లో ఉన్న పరిష్కార శాతం రానున్న రోజుల్లో డిస్టింక్షన్ స్థాయికి చేరుకుంటుందని అన్నారు.

### కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు

# పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

- లక్షలాదిగా వచ్చే భక్తులకు సకల ఏర్పాట్లు చేయాలి
- రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- గతంలో సమ్మక్క - సారక్క ఇతర దైవ కార్యాల అనుభవాలతో ఏర్పాట్లు చేయాలి
- చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు
- పెండింగ్ ఇంజినీరింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబులు ఆదేశం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే అంతర్వాహిని సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి ( మిథునరాశి )లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రా రంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్‌లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారులకు మంత్రులు నివేదించారు.

ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు. భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.

**పీఠాధిపతులో పవిత్ర పుష్కర స్నానం**

సరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

### సీఎం రేవంత్ మాటలతో

# సమాజం తలదించుకుంటుంది



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న మాటలు యావత్ తెలంగాణ ప్రజలు తలదించుకునేలా, వారి ఆత్మస్థైర్యం దెబ్బతినేలా ఉన్నాయని ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడారు. రేవంత్ రెడ్డి నీకు చేతకాకపోతే రాజీనామా చేసి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్న. ఎన్నికలప్పుడు నువ్వు పలికిన ప్రగల్భాలు, ఇచ్చిన హామీలు నేను నెరవేర్చలేనని బేషరతుగా క్షమాపణ చెప్పు. ముక్కు నేలకు రాసి తప్పుకో. చేతనైన వారు వస్తారు చేస్తారు. లేదు సిగ్గుమాలిన పద్ధతిలో అలానే కొనసాగుతా అంటే సందర్భం వచ్చినప్పుడు ప్రజలు కర్రు కాల్చి వాత పెడతారు. నిన్ను గెలిపించిన ఖర్మానికి అప్పటివరకు భరిస్తారు. నీ మాటలవల్ల తెలంగాణ సమాజం తలదించుకుంటుంది. దేశంలో మన పరువుపోయింది. తెలంగాణ ప్రజలు, ఉద్యోగులు భయపడేవారు కాదు. ప్రేమకు లొంగుతారు బెదిరింపులకు కాదు. మాయచేసుడు మత్తరించుడు తెలంగాణ ప్రజల రక్తంలో ఉండదు బిడ్డా.. ఎస్మా ప్రయోగించిన వారి గతమేయ్యిందో తెలుసుకదా. దసరా పండుగే వద్దు తెలంగాణ కావాలని కొట్లాడిన గొప్పవారు ఆర్టీసీ కార్మికులు అని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి దివాలా కోరు ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి అబద్దాలకోరని తేలిపోయింది. 2014 లో 30 వేల కోట్ల ఓన్ టాక్స్ రెవెన్యూ ఉన్న రాష్ట్రం 11 ఏళ్లలోలక్ష 30 వేల కోట్ల ఆదాయంకు చేరుకుంది అంటే ఇది దివాలా రాష్ట్రమా ? లక్షకోట్ల బడ్జెట్ మూడు లక్షల కోట్లకు పెరగడం దివాలా నా ? నిన్ను సీఎం చేసిన ఖర్మానికి నువ్వు ధ్వంసం చేస్తున్నది తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ రాష్ట్ర గొప్పతనాన్ని. ఇది నీ సిగ్గు మాలినతనానికి, నీ బుద్ధిలేనితనానికి, అనుభవలేమికి నిదర్శనం.ఇంత చేతకానితనంతో ఎందుకు ప్రజల దగ్గరికి వచ్చి ఓట్లు వేయమని అడిగావు. దేశ చిత్రపటం మీద గొప్పగా వెలుగొందిన తెలంగాణ, అభివృద్ధి చెందుతున్న తెలంగాణ.. ప్రపంచంలోనే అమెరికా వంటి దేశంలో గొప్ప పాత్ర నిర్వహిస్తున్న తెలంగాణ బిడ్డల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి.మొత్తం తెలంగాణ సమాజమే దిగజారిపోయేందనేలా ఆత్మన్యూనతా భావంతో మాట్లాడుతున్నారు.తెలంగాణ ఎన్నడూ కూడా పేదది కాదు.. తెలంగాణ పేదరికంలో ముంచబడింది.నిజాం కాలం నాడే తెలంగాణలో రైల్వే వ్యవస్థ, ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ, రామప్ప, లక్నవరం లాంటి కాకతీయులు కట్టిన చెరువులతో.... దేశంలోనే అత్యధిక చెరువులు కలిగి వరి పండించే ప్రాంతంగా, సన్న అన్నం తినే ప్రాంతంగా వెలుగొందిందన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1969లో ఉద్యమం వచ్చింది. నిధులు మావి.. సొమ్ము మాది.. సోకు మీది అయిందని... ఉద్యోగాలు మావి.. మీరు అనుభవిస్తున్నారంటూ తెలంగాణ ప్రజలు ఉద్యమించారు. తెలంగాణ ఉద్యమం కొనసాగుతున్నపుడు అనేక సందర్భాల్లో తెలంగాణ స్వయంగా వ్యవసాయ రంగం, మౌలిక వసతుల రంగంలో, ఐటీ రంగంలో అభివృద్ధి చెందిందిగా,.. తెలంగాణను, హైదరాబాద్ ను మించిందేదీ లేదంటూ ఆనాడు చెప్పినం. తెలంగాణకు 50 శాతం పైబడి ఆదాయం హైదరాబాద్ నుంచే వస్తోందని చెప్పినం అని అన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలి

- తక్షణమే పార్లమెంట్‌లో చర్చించి ఆమోదించాలి
- ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: 9వ షెడ్యూల్ ప్రధాన ఉద్దేశం భూసంస్కరణలు మరియు ఇతర సామాజిక- ఆర్థిక చట్టాలను రాజ్యాంగం లోని ప్రాథమిక హక్కులను ఉల్లంఘించారని చెప్పి కోర్టుల్లో ఈ జాబితా లోని 284 చట్టాలను సవాలు చేయడం చెల్లదు అని రాజ్యాంగం చెప్పున్నదని ఓబీసీ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మెజారిటీ ఉత్పత్తి కులాలు బిసి కులాలు, ఈ దేశ సంపద సృష్టించడంలో కీలక పాత్ర బీసీ కులాలదే అని కొనియాడారు. ప్రజాస్వామ్యం, సంపూర్ణ సామాజిక న్యాయం వర్ధిల్లాలి అంటే రాజ్యాంగంలో బీసీలను 9 షెడ్యూల్ చేర్చాలని విద్యార్థి, యువతరం ఉద్యమించడం సామాజిక బాధ్యత అని అన్నారు . భారతదేశం ప్రజాస్వామ్య, గణతంత్ర,అతి పెద్ద లిఖిత రాజ్యాంగం అని ప్రపంచ చరిత్రలో గుర్తింపు ఉన్నది అన్నారు. అయితే ఈ ప్రజాస్వామ్యం లో మేమెంతో మా వాటా అంత ,లేదని దేశవ్యాప్తంగా బీసీ ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. కానీ ఈ దేశ పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు లోక్‌సభ, రాజ్యసభలో 77 సంవత్సరాలు గా రాజ్యాంగ విరుద్ధంగా ఆదాని, అంబానీ లాంటి బడా కార్పొరేట్లకు దోచిపెడుతున్నారన్నారు . 77 ఏళ్ల పాలన ఫలితాలు చూస్తే ప్రభుత్వ రంగం కుదించకపోయి, ప్రవేట్ రంగం రోజు రోజుకు పెరుగుతూ మీడియా, రియల్ ఎస్టేట్, పెద్ద పెద్ద ఆసుపత్రులు, కాలేజీలు, సినిమా థియేటర్లు, ఇన్ఫ్రా కంపెనీలు,ఇంజినీరింగ్- మెడికల్ కాలేజీలు అగ్రవర్ణాలే వ్యాపారస్తులుగా చలామణి అవుతున్నారు. బడుగు బలహీన వర్గాల కు నిరుద్యోగం, ఆకలి చావులు, అవమానాలు, సామాజిక వివక్షత కళ్ళకు కొట్టొచ్చినట్లు కనబడుతున్నాయన్నారు.తమిళనాడు రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగం అయినప్పుడు అక్కడ బీసీ లు 30 సంవత్సరాలుగా 69% శాతం రిజర్వేషన్లు అనుభవిస్తున్నారు. రిజర్వేషన్ల వ్యతిరేకులు కోర్టుల్లో సవాలు చేసిన ఇది రాజ్యాంగ విరుద్ధమని,9వ షెడ్యూల్ ను కోర్టుల్లో సవాళ్లు చేయరాదని, రాజ్యాంగం పొందుపరిచారని జడ్జీలు తీర్పులు తమిళనాడు బీసీ లకు అనుకూలంగా ఇస్తున్నారు . కానీ ఆధునిక ప్రభుత్వాలు ప్రజల ఆర్థిక పరమైన అంశాలలో రిజర్వేషన్లు ఇవ్వద్దని , రాజ్యాంగం,సుప్రంకోర్టు ధర్మాసనాలు చెప్తున్నాయి. 2019 లో ఎన్డీఏ ప్రభుత్వం అగ్రకుల జనాభా లేకున్నప్పటికీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కోర్టుల లను ఖాతరు చేసి ,దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీల రిజర్వేషన్లు పెంచడానికి అవకాశం ఉన్న మొసలి కన్నీరు కార్చుతున్నారు.కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల, బీసీ సమాజం పట్ల వివక్షతను ఎందుకు చూపుతున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వ పరిధి, బీసీల జీవన స్థితిగతుల పెరుగుదలకు,అభివృద్ధికి, తొమ్మిదో షెడ్యూల్లో చేర్చి చట్టం చేయడమే దీర్ఘకాలిక పరిష్కారం అన్నారు . లేనిపక్షంలో బీసీ ల రిజర్వేషన్ల ను తక్షణమే పార్లమెంట్లో బిల్లు పెట్టి 9వ షెడ్యూల్ ద్వారా చట్టం చేయాలని, రిజర్వేషన్లు శాశ్వత పరిష్కారం కొరకు 50% క్యాప్ ను తొలగించి బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు 80 రిజర్వేషన్లు, భవిష్యత్ బీసీ సమాజ పరిరక్షణ కొరకు , తెలంగాణ రాష్ట్ర సాధన మాదిరిగా విద్యార్థి, యువత ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సూచించిన టీపీటీఎఫ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: తెలంగాణ సచివాలయంలో నూతనంగా నియామకం కాబడిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు గారిని టీపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ కలిసి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోగలరని టీపీటీఎఫ్ పక్షాన రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.నారాయణమ్మ, ఎం.లక్ష్మయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు ఎస్.విజయ్, దామెర రాజయ్యలు ప్రాతినిధ్యం చేశారు. ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీసు రూల్సు రూపొందించి పాఠశాల విద్యారంగంలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని, అన్ని యాజమాన్యాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ప్రమోషన్లు, బదిలీల షెడ్యూల్ను వేసవి సెలవుల్లో విడుదల చేసి వెంటనే ప్రక్రియను ప్రారంభించాలని,సి.పి.ఎస్. విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, కాంట్రాక్టు వ్యవస్థను రద్దు పరిచి, కెజిబివి మరియు సమగ్ర శిక్షలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగ, ఉపాధ్యాయిలను రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగులకు నగదు రహిత వైద్య విధానాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు.

# సంక్షేమానికి సంకెళ్లు..



- హాస్టళ్ళు మూసివేస్తుంటే కూడా మెస్ బిల్లు చెల్లించరా?
- కాలేజీ పరీక్షలు బహిష్కరిస్తుంటే కూడా ఫీజుల బకాయిలు చెల్లించరా?
- చీఫ్ సెక్రటరీతో బీసీ నాయకులు చర్చలు. వెంటనే బకాయిలు చెల్లించాలని బీసీ నేత, ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రజా పాలనలో సంక్షేమానికి సంకెళ్లు ఏమిటని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు., ఎంపీ ఆర్ కృష్ణయ్య ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

7 నెలలుగా బీసీ కాలేజీ హాస్టల్లో మెస్ బిల్లులు బకాయిలు చెల్లించడం లేదు. దీనితో హాస్టల్లో మూసివస్తామని అధికారులు నోటీసులు ఇచ్చారు. అయినా ప్రభుత్వం ఇంకా బడ్జెట్ ఇవ్వలేదు. రాష్ట్రంలోని 12 యూనివర్సిటీల పరిధిలో 600 డిగ్రీ కాలేజీలలో చదివే 6 లక్షల మంది విద్యార్థుల పరీక్షలు బహిష్కరిస్తుంటే ఫీజుల బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని ఆర్ కృష్ణయ్య నాయకత్వంలో మంగళవారం సచివాలయంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావుతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

కూరగాయలు, మాసం, గుడ్ల బిల్లులు గత పప్పులు, నూనెలు, ఇతర నిత్యావసర వస్తువుల బిల్లులు గత 5 నెలలుగా చెల్లించడం లేదు. దీనితో హాస్టళ్లకు కూరగాయలు, పప్పులు, గుడ్లు తదితర వస్తువులు సరఫరా చేసి కాంట్రాక్టర్లు వ్యాపారస్తులు అప్పుల పాలయ్యారు. నిత్యావసర వస్తువులు సరఫరా నిలిపి వేశారు. దీనిమూలంగా హాస్టల్లో మూసివేస్ పరిస్థితి ఏర్పడింది. హాస్టల్ అద్దెలు 3 సంవత్సరాలు, ఒక సంవత్సరం కరెంట్ బిల్లులు పెండింగ్ లో ఉన్నవి. ఇంజనీరింగ్, పార్మసీ, మెడిసెన్, డిగ్రీ, పీజీ కోర్సులు చదివే ఎసిసి / ఎస్టి / బిసి/ మైనారిటీ విద్యార్థులకు ఫీజు మినహాయింపు స్కీము ప్రవేశ పెట్టింది. అంటే కోర్సులలో అడ్మిషన్ల సమయంలో ఫీజులు వసూలు చెయ్యరాదని స్పష్టంగా యుంది.

కానీ ప్రభుత్వం సకాలంలో బడ్జెటు విడుదల చేయకపోవడంతో గత 3 సంవత్సరాలుగా నాలుగు శాఖలలో కలిపి 4,000 కోట్ల బకాయిలు పేరుక పోయాయి. గత మూడు సంవత్సరాలుగా రాష్ట్ర కాలేజీ కోర్సులు చదివే బిసి/ ఈబిసి/ఎస్ సి/ఎస్టి విద్యార్థుల 4,000 కోట్ల ఫీజుల బకాయిలు ప్రభుత్వం చెల్లించడం లేదు. దీనితో విద్యార్థులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.రాష్ట్రంలో 12 యూనివర్సిటీలలోని అనుబంధ కాలేజీ విద్యార్థుల డిగ్రీ పరీక్షలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. రెండు సార్లు బహిష్కరించారు. దీని మూలంగా సకాలంలో పరీక్ష నిర్వహించకపోవడంతో పీజీసెట్, లా సెట్, ఇతర పోటీ పరీక్షలు రాయడానికి మూడో సంవత్సరం విద్యార్థులు అర్హత కోల్పోతున్నారు. ఏప్రిల్ నెలలో జరగాల్సిన డిగ్రీ పరీక్షలను కాకతీయ, శాతవాహన, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ నిర్వహించకపోవడం ప్రభుత్వ చేతగాని తనమే. మరోవైపు ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు డిగ్రీ పరీక్షలు నిర్వహించకుండా నిరసనలు తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం మొద్దు నిద్ర నటిస్తున్నదని దుయ్యబట్టారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు అప్పుల ఊబిలో కూరుకుపోయాయి. కళాశాల ఆ. యాజమాన్యాలు అప్పులు తెచ్చి బోధన, బోధనేతర సిబ్బందికి జీతాలు చెల్లిస్తున్న పరిస్థితి. అద్దెలు, అప్పులు పెరిగిపోవడంతో ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లను నిలిపివేయగా, కొన్నిచోట్ల కళాశాలలకుతాళం వేసి ఇప్పటికి సెలవులు ప్రకటించాడు. ఇంత జరుగుతుంటే తమకేమీ పట్టినట్లు సీఎం, మంత్రులు వ్యవహరిస్తుండడం సిగ్గుచేటు అని తప్పుపట్టారు.

**VIJAYAWADA MUNICIPAL CORPORATION (VMC)**

The following individual sites are submitted for the forthcoming TDR Committee meeting, which will be headed by the Commissioner of Vijayawada Municipal Corporation. The meeting will cover the areas mentioned below. Any Suggestion or objections regarding the issuance of the TDR bonds for the applications listed below should be submitted to this office (Circle-II, VMC main office) within 7 days. If no objections are received with in this period. Further action will be taken for the issuance of TDR bonds.

**Municipal Corporation, Vijayawada**
**Agenda for the TDR Scrutiny Committee**

| Sl. No. | Name of the Site Owner | Extent (in Sq. Yds) | Location | Document No |
|---|---|---|---|---|
| Circle-2 | | | | |
| 1 | Smt Kanjarla Sravanthi, W/o M.Chandra Sekhar | 466.66 | RS. No 158/3, Gunadala, Vijayawada | Main Doc No: 3015/2025 & 3016/2025 Link Doc:2206/2007& 2208/2007 |

**Sd/- Commissioner**

టాలీవుడ్ నుంచి వచ్చి అతి పెద్ద సక్సెస్ సాధించిన సినిమాల్లో ఒకటిగా నిలిచిన చిత్రం 'జగదేకవీరుడు అతిలోక సుందరి'. అంతేకాదు మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ఓ మైలురాయిగా నిలిచిన సినిమా ఇది. 1990వ సంవత్సరం మే



నెల 9వ తేదీన విడుదలైన ఈ సినిమా అప్పట్లో ఓ సంచలనమే. అయితే ఈ ఏడాది ఈ సినిమా 35వ

## సరికొత్తగా 'జగదేకవీరుడు అతిలోక సుందరి'

వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మే 9న మళ్లీ థియేటర్లలో విడుదలకు సిద్ధం చేశారు. అది కూడా 2డి అండ్ 3డి ఫార్మాట్లలో. ఈ సోషియో-ఫాంటసీ డ్రామాకు విజనరీ దర్శకుడు కే. రాఘవేంద్రరావు దర్శకత్వం వహించగా.. వైజయంతి మూవీస్ బ్యానర్ పై ప్రముఖ నిర్మాత అశ్వినీ దత్ నిర్మించారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ బ్యానర్‌కి ఒక గేమ్‌చేంజర్‌గా ఆయన ఇప్పటికీ భావిస్తుంటారు. ఈ చిత్రంలో మెగాస్టార్ చిరంజీవికి జోడిగా శ్రీదేవి నటించి ప్రేక్షకుల మనసులను గెలుచుకుంది. అమ్రిష్ పురి, అల్లు రామలింగయ్య, కన్నడ ప్రభాకర్, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, రామిరెడ్డి, బేబీ శాలిని, బేబీ షామ్లీ వంటి ప్రతిభావంతులైన నటీనటులు కీలక పాత్రలు పోషించారు. అయితే ఈ క్లాసిక్ చిత్రాన్ని లేటెస్ట్ ప్రింట్ తో నేటితరం ప్రేక్షకుల ముందు పెట్టాలనే సవాలుతో చిత్ర బృందం ఎంతో కష్టపడింది. మూడు సంవత్సరాల పాటు ఎన్నో చోట్ల, ఎంత వెతికినా కూడా అసలైన నెగటివ్ దొరకలేదు. చివరికి దొరికిన కాపీ కూడా చాలా దెబ్బతిని ఉంది. అయినప్పటికీ, ప్రసాద్ కార్పొరేషన్ సహకారంతో చిత్రబృందం అవిశ్రాంతంగా శ్రమించి ఫ్రైమ్ ఫోకస్ సాయంతో 3డి రూపానికి తీసుకురావడంలో విజయవంతమయ్యారు. 2018లో 'జగదేకవీరుడు అతిలోక సుందరి' నెగటివ్ రీల్ కోసం వెతుకులాట మొదలుపెట్టారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని ప్రతి మూలకు ఫోన్ చేసి, చిన్న థియేటర్లలోనూ ఉపయోగపడే రీల్ ఉందేమో అడిగి తెలుసుకుంది చిత్రబృందం.

## విడుదలకు సిద్ధమవుతున్న 'షష్టి పూర్తి'

రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా పవన్ ప్రభ దర్శకునిగా పరిచయమవుతున్నారు. 'మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్' పతాకం పై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 30 న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు పవన్ ప్రభ , రూపేష్ మాట్లాడుతూ " ఈ సినిమాకి ఎందరో హేమాహేమీలు పని చేశారు.



అభినయంలో ఆరితేరిన రాజేంద్రప్రసాద్, అర్చన ఈ సినిమాకు మెయిన్ అస్సెట్. ఇక ఇళయరాజా స్వరాల వల్ల మా చిత్రానికి ప్రేక్షకుల్లో గొప్ప అటెన్షన్ వచ్చింది. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు టాప్ లిస్ట్ లో ఉన్నాయి. మళ్లీ వి%శీ%టేజ్ ఇళయరాజాను వింటున్నామని అందరూ ప్రశంసిస్తున్నారు. 'ఏదో ఏ జన్మలోదో ..' పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సాహిత్యం అందించడం మా అదృష్టం. రెహమాన్ రచించిన 'ఇరు కనులు కనులు కలిసి మురిసె' పాటను ఎస్పి చరణ్ , విభావరి ఆలపించారు. ఎక్కడ విన్నా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ పాటల కారణంగా ప్రేక్షకుల్లోనే కాకుండా, బిజినెస్ సర్కిల్స్ లో కూడా మా సినిమాపై స్పెషల్ అటెన్షన్ వచ్చింది. అలాగే ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ కి కూడా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అవుట్ పుట్ కూడా అద్భుతంగా వచ్చింది. కచ్చితంగా ఈ సమ్మర్ కి మంచి ఫీల్ గుడ్ మూవీ తో వీడ్కోలు చెప్పవచ్చు. మిగిలిన 3 పాటలను, ట్రైలర్ ను త్వరలోనే విడుదల చేస్తాం " అని తెలిపారు.

## తెలుగు సినిమాలపై 100శాతం ట్యాక్స్ విధించిన ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్న ఒక జీవో జారీ చేసినట్లు న్యూస్ లో చూడడం జరిగింది. ఇండియన్ సినిమాలు, అమెరికాయేతర సినిమాలపై 100 శాతం టాక్స్ విధిస్తున్నట్లు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చాలా అన్యాయం అని తెలంగాణా ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీ అనేది ఒక కంపెనీ కాదు. 24 క్రాఫ్ట్ లలో కొన్ని లక్షల మంది కార్మికుల జీవనాధారం ఫిల్మ్ ఇండస్ట్రీ. మన సౌత్ ఇండియన్ సినిమాలు వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి తీస్తున్నారు. ఇక్కడ ఎంత కలెక్షన్స్ వస్తాయో, అమెరికాలో కూడా అదే విధంగా కలెక్షన్స్ వస్తున్నాయి. అలాగే అమెరికాలో మన ఇండియన్స్ కూడా లక్షల మంది ఉన్నారు. కాబట్టి ఇండియన్ సినిమాలకు కూడా అక్కడ కలెక్షన్స్ బాగా వస్తున్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే భారీ బడ్జెట్లో సినిమాలు తీస్తున్నారు. సక్సెస్ అయిన సినిమాలు చిన్నా పెద్దా తేడా లేకుండా అమెరికాలో కూడా కలెక్షన్ రాబడుతున్నారు. కానీ ఇప్పుడు 100 శాతం టాక్స్ విధానం అంటే మన సినిమాలను అక్కడ డిస్ట్రిబ్యూట్ చెయ్యడానికి ఎవ్వరూ సాహసించరు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్‌కి మా తెలంగాణా ఫిల్మ్



ఛాంబర్ విజ్ఞప్తి. పెంచిన 100 శాతం టాక్స్ విధానాన్ని వెనక్కి తీసుకుని ఇది వరకు లాగా ఉంచాలని కోరుతున్నాము. ఎందుకంటే అమెరికా ప్రెసిడెంట్ అంటే ప్రపంచ దేశాలన్నింటికి పెద్దన్నలా భావిస్తాం. కాబట్టి మీ తమ్ముళ్ళుగా వుండే ఈ దేశాలను, రాష్ట్రాలను అన్నింటిని దృష్టిలో ఉంచుకుని అన్ని దేశాల ఫిల్మ్ ఇండస్ట్రీలకు మంచి జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. ఇంగ్లీష్ మూవీస్ కూడా ఇండియా లో అన్ని రాష్ట్రాల్లో సక్సెస్ ఫుల్‌గా ప్రదర్శించబడుతున్నాయి. కానీ టాక్స్ విధానంలో ఏ మాత్రం వ్యత్యాసం ఉండదు. అది మీరు దృష్టిలో ఉంచుకుని టాక్స్ విధానాన్ని మునుపటిలా యధావిధంగా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

## ఎన్టీఆర్ బర్త్‌డే సర్‌ప్రైజ్

సంవత్సరం మొత్తంలో ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఎంతగానో వెయిట్ చేసే నెల ఏదంటే మే నెలే. దానికి కారణం లేకపోలేదు. మే నెలలో సీనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజుతో పాటూ జూనియర్ పుట్టినరోజు కూడా ఉంది. మే నెల వస్తే తమ అభిమాన హీరోని రెండు సార్లు చూడొచ్చని ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆశ. ఎన్టీఆర్ బర్త్ డే రోజున హైదరాబాద్‌లోనే ఉంటే తన ఇంటిపైకి వచ్చి ఫ్యాన్స్ కు కనిపిస్తాడు. తన తాత ఎన్టీఆర్ పుట్టినరోజు నాడు ఎన్టీఆర్ ఘాట్ కు వెళ్తాడు. అలా రెండుసార్లు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కు దర్శనమిస్తాడు. ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా తన ఫ్యాన్స్‌కు ఆయన పని చేస్తున్న సినిమాల నుంచి ఏదొక కంటెంట్ ను రిలీజ్ చేసి ట్రీట్ ఇస్తూ ఉంటాడు. ఈసారి కూడా ఎన్టీఆర్ తన ఫ్యాన్స్ కోసం బర్త్ డే సర్‌ప్రైజ్ ఇవ్వబోతున్నాడు. ప్రస్తుతం ఎన్టీఆర్ చేతిలో రెండు సినిమాలున్నాయి. అవి వార్2 తో పాటూ ప్రశాంత్ నీల్ తో చేస్తున్న సినిమా. అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేస్తున్న వార్2 షూటింగ్ ఆల్మోస్ట్ ఫినిష్ అయింది. ప్రశాంత్ నీల్ సినిమా రీసెంట్ గానే మొదలైంది. ఈ రెండు సినిమాల నుంచి ఎన్టీఆర్ బర్త్ డేకు విషెస్ తెలియచేస్తూ ఫ్యాన్స్ కు ట్రీట్ ఇవ్వడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఎన్టీఆర్-నీల్ సినిమా నుంచి ఓ చిన్న గ్లింప్స్ ను ఆల్రెడీ రెడీ చేశారట. టైటిల్ ను అనౌన్స్ చేస్తూ ఓ స్పెషల్ పోస్టర్ తో పాటూ చిన్న వీడియో గ్లింప్స్ ను రిలీజ్ చేయబోతున్నారట. వార్2 సినిమా నుంచి కూడా ఎన్టీఆర్ బర్త్ డే కు సర్‌ప్రైజ్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది.

## మే 9న ఇంద్రజ, అజయ్ జంటగా నటించిన 'CM పెళ్లాం'

ప్రముఖ నటుడు అజయ్, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం CM పెళ్లాం'. రమణారెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను బీఆర్‌కే నిర్మించారు. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఈ సినిమా ప్రెస్‌మీట్‌ను నేడు చిత్ర యూనిట్ హైదరా




బాద్‌లో నిర్వహించింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. "ఎమ్మెల్యే.. సీఎం అవుతాడు. ఎలక్షన్లు రాగానే ఎమ్మెల్యేగా కంటెస్ట్ చేసే వ్యక్తే కాకుండా ఆయన సతీమణి ఓట్లు అడగడం తెలిసిందే. కానీ గెలిచాక ఎంతమంది తమ ఇంటికి వచ్చిన ఓటర్లను కలుస్తున్నారు? సినిమా ద్వారా ఈ ప్రశ్నను నేను అడుగుతున్నా. కనీసం ఈ సినిమా తర్వాత అయినా అది ప్రారంభమవుతుందని నేను ఆశిస్తున్నా. ఎమ్మెల్యే కాస్త బిజీగా ఉండి బయట తిరుగుతున్న సమయంలో ఇంటికి పెద్ద సంఖ్యలో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన వ్యక్తులను ఎమ్మెల్యే పెళ్లాం ఒక రెండు లేదంటే మూడు గంటల పాటు కలిస్తే చాలా మార్పులొస్తాయని నమ్మాను. ఏదో చేయాల్సిన అవసరం లేదు కానీ కలిస్తే చాలు మార్పొస్తుందని ఈ సినిమాలో చూపించా. ఇక యంగ్‌స్టర్స్ గురించి కూడా ఈ సినిమాలో చూపించాను. గత ప్రెస్‌మీట్‌లో నేను పాటలో 'హైడ్రాబాద్ సిటీ' అన్నానని కాంట్రవర్సీ చేశారు. నేను అన్నది హైదరాబాద్ బ్యాడ్ అని కాదు. సీఎం రేవంత్ రెడ్డి 'హైడ్రా'అనేది బయట పెట్టారు. అది సక్సెస్ అయితే వర్షాలొచ్చినప్పుడు సిటీ మునిగిపోకుండా ఉంటుంది. మొన్న వైరస్ టైంలో మాస్క్ చూశాం. ఇప్పుడు రాజకీయ వ్యవస్థలో వైరస్ వ్యాధి కన్నా మించింది బురీతు. మీడియా ముందుకు వచ్చి రాజకీయ నాయకులు బురీతులు మాట్లాడకూడదన్న పాయింట్‌ను ఈ సినిమా ద్వారా బయటపెడుతున్నా. గవర్నమెంట్ జీవోలను ఆపిన హైకోర్టు.



ప్రముఖ నటి సమంత నిర్మాతగా ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్న చిత్రం 'శుభం'. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీకి వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు సమంత మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

నటిగా ఓ శుక్రవారం ఎలా ఉంటుందో నాకు అనుభవం ఉంది. కానీ నిర్మాతగా ఇది నాకు మొదటి శుక్రవారం. ఎంతో నర్వెస్‌గా ఉన్నాను. నిర్మాతకు ఎన్ని కష్టాలు ఉంటాయో నాకు

## 'శుభం'కి మంచి డేట్ దొరికింది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం



ఇప్పుడు అర్థం అవుతోంది. గత వారం రోజులుగా నిద్రలేని రాత్రులే గడుపుతున్నాను. పోస్ట్ ప్రొడక్షన్ టీం, మిక్సింగ్ టీం, ఎడిటింగ్ ఇలా అందరూ నిద్ర లేకుండా పని చేస్తున్నారు. నాకు నా టీం మీద మరింత గౌరవం పెరిగింది. 'శుభం' చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి కథ. సినిమాపై నాకు చాలా నమ్మకం ఉంది.

నటిగా నేను ఎంతో చూశాను. ఎంతో అభిమానం లభించింది. కానీ ఇంకా ఏదో చేయాలనే తపన, కోరిక మాత్రం ఉంటూ వచ్చింది. నేను తీసుకున్న ఆ బ్రేక్ టైంలో చాలా ఆలోచించాను. హీరోయిన్‌గా నేను ఏ సినిమాలు చేయలేకపోయాను. అసలు ఇక సినిమాల్లో నటిస్తానో కూడా తెలియని సమయంలో నిర్మాతగా మారాలనే ఆలోచన వచ్చింది. నటించకపోతేనేం సినిమాలు నిర్మించొచ్చు కదా అని అనుకున్నాను. కెరీర్ మొదలు పెట్టి దాదాపు 15 ఏళ్లు అయింది. నాకు ఇంత అనుభవం ఉంది కదా అని ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేశాను. ఎలాంటి హడావిడి లేకుండా సినిమాను ప్రారంభించాం. 8 నెలల్లోనే చిత్రాన్ని పూర్తి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నాం.

'శుభం' అనే టైటిల్ పెట్టడానికి కారణం ఉంది. ఈ చిత్రంలో ఎక్కువగా సీరియల్ గురించి ఉంటుంది.. ఆ సీరియల్‌లో శుభం కార్డ్ ఎప్పుడు పడుతుందా? అని అంతా ఎదురుచూస్తుంటారు. అందుకే ఆ టైటిల్ పెట్టాం. ఇక నా ప్రొడక్షన్ కంపెనీకి ట్రా లా లా అని పెట్టడానికి కూడా కారణం ఉంది. చిన్నప్పుడు 'బ్రౌన్ గర్ల్ ఇన్ ది రెయిన్' అనే పద్యం ఉండేది. అందుకే ట్రా లా లా అని పెట్టాం.

గౌతమ్ మీనన్ గారు నాకు మొదటి ఛాన్స్ ఇచ్చారు. ఆయన తల్చుకుంటే ఆ టైంలో ఏ టాప్ హీరోయిన్ అయినా నటించేవారు. కానీ ఆయన నాలాంటి కొత్త వారికి అవకాశం ఇచ్చారు. నేను కూడా నిర్మాతగా కొత్త వారిని ఎంకరేజ్ చేయాలనే లక్ష్యంతోనే ఉన్నాను.

ఎన్నో కలలు కంటూ సినిమా పరిశ్రమలోకి వస్తారు. మా చిత్రం కోసం శ్రియా, శ్రావణి, షాలినీలు ఎంతో కష్టపడ్డారు. నా సినిమాలో నటించిన వారందరినీ చూస్తే నా పాత రోజులన్నీ గుర్తుకు వచ్చాయి.



## 'కాంత' నుంచి భాగ్యశ్రీ బోర్సే క్లాసిక్ బర్త్ డే పోస్టర్

దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ పీరియాడికల్ మూవీ'కాంత' అద్భుతమైన స్టార్ కాస్ట్, ఇంట్రస్టింగ్ ప్రమోషనల్ కంటెంట్ తో సంచలనం సృష్టిస్తూనే ఉంది. లీడ్ పెయిర్ దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సేల స్టన్నింగ్ ఫస్ట్ లుక్స్ మంచి బజ్ క్రియేట్ చేశాయి. హీరోయిన్ భాగ్యశ్రీ బర్త్డే సందర్భంగా మేకర్స్ స్పెషల్ పోస్టర్ని



రిలీజ్ చేశారు. భాగ్యశ్రీని క్లాసిక్ లుక్ లో ప్రజెంట్ చేసిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. పోస్ట్-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ ప్రమోషన్స్‌ని కిక్ స్టార్ట్ చేస్తారు. కాంత గొప్ప కథ, నటీనటులు, టెక్నికల్ టీంతో మస్ట్ వాచ్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది. సినిమా విడుదల తేదీని త్వరలో అనౌన్స్ చేయనున్నారు.

## # సింగిల్ సమ్మర్ రొమాంటిక్ కామెడీ ఆఫ్ ద ఇయర్

కింగ్ ఆఫ్ ఎంటర్‌టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్‌లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ చసింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కేతిక శర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు ? గీతా ఆర్ట్స్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?

గీతాఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయాలని ఎప్పటినుంచో నా కోరిక. అల్లు అరవింద్ ఒక సినిమాని ప్రజెంట్ చేస్తుం టారంటే కచ్చితంగా ఆ సినిమాలో అద్భుతమైనటువంటి కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా గురించి నాకు కాల్ వచ్చినప్పుడు ఫైనల్‌గా గీత ఆర్ట్స్‌లో వర్క్ చేస్తున్నాననే ఆనందం కలిగింది. కథ విన్నప్పుడు చాలా ఎం జాయ్ చేశాను. ఇది వెరీ ఫన్ ఫిల్డ్ ఫిలిం. పర్ఫెక్ట్ స్టార్ కాస్ట్ తో వస్తున్న వెరీగుడ్ ఎంటర్‌టైనర్.

ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?

ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. తను వెరీ ఇండిపెండెంట్, ప్రాక్టికల్ గర్ల్. ఈ కథలో ఎమోషన్ నా క్యారెక్టర్ ద్వారానే వస్తుంది. కొన్ని సీరియస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్. ఈ సినిమా లవ్ స్టోరీ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. నా క్యారెక్టర్ వెరీ రిలేటబుల్ గా ఉంటుంది.

శ్రీ విష్ణుతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

శ్రీ విష్ణు వండర్‌ఫుల్ పర్సన్ చాలా సింపుల్, చాలా హంబుల్‌గా ఉంటారు. యాక్టింగ్ లో కూడా చాలా సపోర్ట్ చేశారు. శ్రీ విష్ణు కామెడీ టైమింగ్ చాలా యూనిక్‌గా ఉంటుంది. ఆయన స్పాట్లో డైలాగ్స్ ఇంప్రవైజ్ చేసే స్తుంటారు. ఆయన పర్ఫార్మెన్స్ చాలా స్పాంటేనియస్‌గా ఉంటుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్‌పీరియన్స్.

ఇవానాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?

ఇవానా వెరీ బ్యూటిఫుల్ అండ్ గర్ల్. ఆన్ స్క్రీన్ లో మా మధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. అయితే ఆఫ్ స్క్రీన్ లో మేము చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తను చాలా పాజిటివ్ పర్సన్.

రాబిన్ వుడ్ లో మీరు చేసిన అదిదా సర్‌ప్రైజ్ పాట వైరల్ అయింది.. మరి ఇందులో అలాంటి డాన్స్ నెంబరు ఉందా ?

అదిదా సర్‌ప్రైజ్ పాట వైరల్ కావడం చాలా హ్యాపీనెస్ ని ఇచ్చింది. సింగిల్ లో అలాంటి డాన్సింగ్ నెంబర్ ఏమీ లేదు. ఇది అవుట్ అండ్ అవుట్ ఫన్ ఫిల్డ్ ఎంటర్‌టైనర్. వెల్ ప్యాకెజ్ సూపర్ ఎంటర్‌టైనింగ్ ఫిలిం. సినిమా చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటారు.


**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**